# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 22-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:190 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## అమెరికాలో మరో ఘోరం..

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం చెలరేగింది. సాయుధ దోపిడీని ధైర్యంగా అడ్డుకున్న భారత సంతతికి చెందిన మహిళను ఓ దుండగుడు వెంబడించి మరీ కిరాతకంగా కాల్చి చంపాడు. మృతురాలిని గుజరాత్‌కు చెందిన కిరణ్ పటేల్ (49)గా గుర్తించారు. యూనియన్ కౌంటీలోని పిక్నీ స్ట్రీట్‌లో మంగళవారం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.



## జీఎస్టీతో 'వన్ నేషన్..వన్ టాక్స్'

- జీఎస్టీ సంస్కరణల అమలు వేళ పీఎంవో ప్రకటన
- ఇప్పటి వరకు ఐదుసార్లు ఇలా ప్రసంగించిన మోదీ
- నేటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం
- జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది
- జీఎస్టీ 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీఢిల్లీ నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభమవుతుందని, జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. దేశమంతా సంతోషపడే జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వస్తున్నాయని, జీఎస్టీ 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయని పేర్కొన్నారు. రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుందని.. కొత్త జీఎస్టీ వల్ల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనం ఉంటుందని తెలిపారు.

### కృష్ణానది జలాల పంపిణీలో న్యాయం జరిగేంత వరకు

# పోరాటం ఆగదు

**రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- గత పాలకులు కృష్ణా నది జలాల పంపకంలో పదేళ్ల నిర్లక్ష్యం
- గత పాలకులు లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో 3బ్యారేజ్ లు నిర్మిస్తే మూడేళ్ళకే కూలిపోయింది



**ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ డ్యామ్ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.**

హుజూర్ నగర్/పాలకీడు,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

హుజూర్ నగర్ నియోజకవర్గంలోని పాలకీడు మండల పరిధిలో జాన్ పహడ్ గ్రామంలో కృష్ణానదిపై నిర్మిస్తున్న జవహర్ జాన్ పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కెప్టెన్ ఉత్తమ్ మాట్లాడుతూ... కృష్ణా నది జలాల పంపకంలో గత పాలకులు పదేళ్ల నిర్లక్ష్యం చేయటంతో కృష్ణా నదిలో 811 టీఎంసీలలో ఆంధ్రకు 512 టీఎంసీలు, తెలంగాణాకి 299 టీఎంసీలకి వ్రాత పూర్వకంగా ఒప్పుకున్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక నదీ పరివాహక ప్రాంతం ఆయకట్టు, జనాభాను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ ప్రకారం తెలంగాణకు 70 శాతం జలాలు కేటాయించాలని పోరాడుతు న్నామని ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించామన్నారు. మరోసారి ఢిల్లీ వెళ్లి తెలంగాణాకు న్యాయం జరిగేలా వాదనలు వినిపిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్ ను నిర్మించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు.అందుకు కార్యాచరణ మొదలు పెడతామని తెలిపారు.గత పాలకులు లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో 3 బ్యారేజ్ లు నిర్మిస్తే మూడేళ్ళకే కూలిపోయిందన్నారు.



## ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనం

- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని వెల్లడి
- తొమ్మిది రోజుల పాటు వేడుకలు వైభవంగా జరపాలని ఆకాంక్ష
- ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, కష్టసుఖాలను కలిసి పంచుకునే వారి సామూహిక జీవన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు.



## రూ.300 కోట్లతో దుర్గా మండపం

- మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ నగరంలోని వీఐపీ పరస్పర్ నగర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఏర్పాటు
- 30 ఎకరాల విస్తీర్ణంలో మండపం

సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ నగరంలో దేశ చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన దుర్గా మండపం రూపుదిద్దుకుంది. దాదాపు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అద్భుత కట్టడం, భక్తులకు, సందర్శకులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు కళాత్మక మహత్తును కూడా పంచనుంది.



## మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

- రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హనుమకొండ సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

ప్రకృతిలో లభించే అనేక రకాల పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రాత్రి వరంగల్ లో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

### 2026 జాతర నాటికి ప్రపంచ స్థాయి సదుపాయాల

# కల్పనే లక్ష్యం

**మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష**

**మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.**

- గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం
- పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్క-సారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి.





## తెలంగాణకు భారీ వర్ష సూచన

- రాష్ట్రంలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వానలు
- నేడు 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది

### హెచ్‌సీయూ విద్యార్థి విభాగంలో ఏబీవీపీ

# ఘన విజయం

- హెచ్‌సీయూ విద్యార్థి విభాగంలో అధ్యక్షుడిగా శివ పాలెపు గెలుపు
- ప్రధాన కార్యదర్శిగా శ్రుతి ప్రియ, సంయుక్త కార్యదర్శిగా సౌరభ్ శుక్లా విజయం

హైదరాబాద్,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)



ఢిల్లీ యూనివర్సిటీ తర్వాత, ప్రతిష్ఠాత్మకంగా జరిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఏబీవీపీ %-% ఎస్ఎల్‌వీడీ కూటమి సెంట్రల్ ప్యానెల్‌లోని అన్ని పదవులను కైవసం చేసుకుంది.ఈ ఎన్నికల్లో కూటమికి చెందిన శివ పాలెపు అధ్యక్షుడిగా, శ్రుతి ప్రియ ప్రధాన కార్యదర్శిగా, సౌరభ్ శుక్లా సంయుక్త కార్యదర్శిగా గెలుపొందారు. వీనస్, జ్వాలా సాంస్కృతిక, క్రీడా కార్యదర్శులుగా గెలుపొందారు.

### గాజుల రామారంలో హైడ్రా

# కూల్చివేతలు

- గాజులరామారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- రంగంలోకి దిగిన హైడ్రా, రెవెన్యూ అధికారులు
- రూ.4500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా



హైదరాబాద్,సెప్టెంబర్21,(నిజం చెప్తుతాం)

హైదరాబాద్ నగరంలోని గాజులరామారంలో ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య బుల్డోజర్లతో రంగంలోకి దిగి, అక్రమ కట్టడాలను కూల్చివేయడం ప్రారంభించింది. ఈ చర్యలను స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# చనిపోయిన మహిళా రైతుకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం



అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 21(నిజం న్యూస్) యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రైతు కుటుంబాన్ని పరామర్శించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొక్కిసలాటలో మహిళా రైతు మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి అలాగే బి ఎల్ ఆర్ బ్రదర్స్ తరఫునుంచి బాధిత కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, ఇట్టే కోటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాస్, అంజిరెడ్డి, గోపగాని హనుమంతు, గుండా శ్రీను, చింతల నాగ వీరయ్య, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తునికి దశరథ కు ఘన సత్కారం



ఆలేరు సెప్టెంబర్ 19 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నార్సింగ్‌లోని ఓం కన్వెన్షన్ హాల్లో మూడు రోజుల పాటు ఫోటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.ఈ వేడుకల్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తునికి దశరథ ని,యమల అప్పి రెడ్డి లను రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి. హుస్సేన్,రాష్ట్ర కోశాధికారి భీమిడి మాధవ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు బోవ చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిలహరి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలువేరు ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# యువత అధిక సంఖ్యలో పాల్గొని తరగతులను జయప్రదం చేయాలి - బేజాడి కుమార్



ఆలేరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) కోదాడ పట్టణంలో సెప్టెంబర్ 25,26 తేదీల్లో జరగబోయే ప్రగతిశీల యువజన సంఘం (పీ.వై.ఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ యువతీ యువకులకు పిలుపునిచ్చారు.ఆదివారం ఆలేరు రైల్వే గేట్ వద్ద కరపత్రం ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని,వైద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కోదాడ లాల్ బంగ్లాలో జరిగే ఈ తరగతుల్లో నిర్మాణం పని విధానం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర మతం%–%ఫాసిజం,నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై బండారు ఐలయ్య,జెవి చలపతిరావు,ఆవునూరి మధు,అంబటి నాగయ్య,గౌని ఐలయ్య తదితరులు బోధించనున్నారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్,కార్యదర్శి సాదుల శ్రీకాంత్,ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగరాజ్,చెకిలం వెంకటేష్,సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు,నాయకులు చిరబోయిన బాలకృష్ణ,కుండె బీరయ్య,దడిగే కృష్ణ,ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



ఆలేరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఆదివారం రోజున ఘనంగా జరిగిన కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి.మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జివిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్,గంగాధరి శ్రావణ్ కుమార్,గుండ్లగూడెం శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఎన్నికల ఫలితంగా కట్కూరి రవి అధ్యక్షుడిగా కట్కూరి కృష్ణ మూర్తి,ఉపాధ్యక్షుడిగా కట్కూరి గోపి,ప్రధాన కార్యదర్శిగా కట్కూరి కరుణాకర్,కోశాధికారిగా కట్కూరి బిక్షపతి, సభ్యులు గా కట్కూరి పాపయ్య,కట్కూరి ఉప్పలయ్య,కట్కూరి చంద్రయ్య,కట్కూరి యాదగిరి,కట్కూరి రాములు,కట్కూరి స్వామి,కట్కూరి నరసింహులు,కట్కూరి అశోక్,కట్కూరి సిద్ధులు,కట్కూరి శ్యామ్,కట్కూరి రాజు,కట్కూరి బాలరాజు,కట్కూరి భాను ప్రసాద్, ఏదునూరి బాల్ రాజ్, ఏదునూరి భాను వంటి కార్యవర్గ సభ్యులు ఎంపికయ్యారు.గ్రామంలోని కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో..సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమం



రామగుండం సెప్టెంబర్ 21, (నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ,మండల శాఖ ఆధ్వర్యంలో..సేవ పక్వాడ్ అభియాన్ కార్యక్రమం లొ భాగంగా,విశ్వకర్మ దేవాలయ ప్రాంత ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమం యువ మోర్చా అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్,సేవా పక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ నాయకులు మాట్లడుతూ...నరేంద్ర మోడీ ప్రభుత్వహయాంలో 90 మిలియన్ల మరుగు దొడ్లు నిర్మించిన,ఘనత మోడీ ప్రభుత్వం. అదేవిదంగా..స్వచ భారత్ ను దేశ వ్యాప్తంగా కొనసాగించలని మంచి సంకల్పంతో ప్రధాన మంత్రి నిర్ణయం తిసుకొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో..బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు,మారేపల్లి శ్రీను,బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్,లింగం నాయకులు గంధం శంకర్,చెట్టిపల్లి నాగేందర్,దూడపాక కుమార్,ఆకుల అఖిల్ గౌడ్,ధనుష్,దావు రాజిరెడ్డి,నాదేం నర్సన్న,ముత్యాల బాలయ్య,రాజమౌలి, ముదం సత్తయ్య మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.300 కోట్లతో దుర్గా మండపం

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ నగరంలో దేశ చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన దుర్గా మండపం రూపుదిద్దుకుంది. దాదాపు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అద్భుత కట్టడం, భక్తులకు, సందర్శకులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు కళాత్మక మహత్తును కూడా పంచనుంది. ఇందౌర్‌లోని వీఐపీ పరస్పర్ నగర్ కాంప్లెక్స్ ప్రాంగణంలో దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఈ మండపాన్ని నిర్మించారు. ఇందులో దేశంలో ప్రసిద్ధి గాంచిన 12 జ్యోతిర్లింగాలు, ఇతర ప్రముఖ ఆలయాల నమూనాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా దక్షిణ భారత ఆలయ నిర్మాణ శైలిని అనుసరించి ఆలయాలను నెలకొల్పారు.ఈ ప్రతిష్టాత్మక నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 500 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు అహర్నిశలు శ్రమించారు. మండప నిర్మాణానికి అవసరమైన ఖర్చులను కృష్ణగిరి పీఠాధిపతి వసంత్ విజయానంద్ గిరి మహారాజ్

# గాయత్రి విద్యానికేతన్ లో పోషకులకు ఉచిత మెగా వైద్య




రామగుండం సెప్టెంబర్ 21, (నిజం న్యూస్ పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థల ఆధ్వర్యంలో.. ఫార్చ్యూన్ మెడికేర్,విరాజ్,శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రుల వారిచే తేది: 22.09.2025, సోమవారం రోజు ఉదయం 10:00 గంటల నుంచి, మధ్యాహ్నం 3:00 గంటల వరకు గాయత్రి విద్యానికేతన్,అమర్ నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో గుండె స్కానింగ్ 2డి ఎకో, బి వి, ఇ సి జి, షుగర్ పరీక్షలు,కంప్యూటర్ ఆధారిత కంటి పరీక్షలు,దంత పరీక్షలు ఉచితంగా చేయబడును.కావున ఈ సదవకాశాన్ని గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మరియు ఇతరులు అందరూ.. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి, అమృత వర్షిని వృద్ధాశ్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి, రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేస్తూ రోగుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమృత వర్షిణి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొండ లక్ష్మణ్ బాబు స్వాతంత్ర సమరయోధుడు , తెలంగాణ తొలి దశ ఉద్యమకరుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన నాయకుడు, తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఘనుడిని కొనియాడారు. నిత్యం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతూ చివరి శ్వాస వరకు ప్రజల అభివృద్ధి తన అభివృద్ధిగా భావించే అత్యంత అరుదైన వ్యక్తుల్లో ఒకడు. ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట లంబాడీల ఆత్మ గౌరవ మహా ర్యాలీ - సభను విజయవంతం చేయండి

**- లంబాడా జేఏసీ-మానుకోట**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 21 (నిజం న్యూస్)లంబాడా రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు ఈ రోజు మానుకోట జిల్లా కురవి మండలం హరిదాస్ తండా గ్రామ పంచాయతీ లోని బాలు తండా, హరిదాస్ తండా మరియు హర్యా తండా లకు పర్యటించి ఆ ప్రాంత ప్రజలతో, నాయకులతో సమావేశం అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడా రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు %ట% సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి మాలోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ మన లంబాడా జాతి ఎదుగుదలను చూసి భద్రాచలం యంఎల్ఏ తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాపురావ్ మరియు ఆదివాసీ సంఘాల నాయకులు లంబాడీ అక్రమ వలసవాదులని, అసలు లంబాడాలు ఎస్టీలే కాదని వారు ఎస్టీ రిజర్వేషన్ పొందే హక్కు లేదని, లంబాడాలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించాలని సుప్రీం కోర్టు లో పిటీషన్ దాఖలు చేశారు, అందుకు సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వమును వివరణ కోరడం జరిగిందని కానీ మన లంబాడాలు అసలు సిసలైన ఈ దేశ మూలవాసులమని , ఎస్టీ రిజర్వేషన్ పొందే చట్టబద్ధమైన హక్కు లంబాడాలకు ఉందని అన్నారు,, కాబట్టి మన జాతి ప్రయోజనాలను, మన జాతి బిడ్డల భవిష్యత్తు కోసం లంబాడా రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదిన మానుకోట జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మ గౌరవ మహా ర్యాలీ %ట% సభకు లంబాడా నాయకులు, యువకులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు, మానుకోట సభ ద్వారా లంబాడీల రిజర్వేషన్ జోలికి వస్తే ఎలా ఉంటుందో ఈ సభ ద్వారా ఈ రాజ్యానికి తెలిసిరావాలని కోరారు... ఈ కార్యక్రమంలో లంబాడా రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్సేవాలాల్ వెంకన్న నాయక్, సేవాలాల్ సేన జాతీయ నాయకులు మోతిలాల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బోడా లక్ష్మణ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడా రమేష్ నాయక్, సేవాలాల్ సేన ఉద్యోగ సేన నాయకులు సాంబశివ నాయక్ మరియు హరిదాస్ తండా గ్రామ పంచాయతీ నాయకులు భూక్య లక్ష్మణ్ నాయక్, మాలోత్ కిషన్ రాజ్ పుత్, మాజీ సర్పంచ్ విజయ్ నాయక్, మాలోత్ మంగిలాల్, మాలోత్ శంకర్ నాయక్, వీరన్న నాయక్, మంగిలాల్ నాయక్, ప్రసాద్ నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, రామ్మూర్తి నాయక్, రాము, హుస్సేన్, సురేందర్, లాల్యి నాయక్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన నటుడు శివారెడ్డి



రామగుండం సెప్టెంబర్ 21, (నిజం న్యూస్) రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో.. బ్రహ్మాండంగా దసరా ఉత్సవాలు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించడానికి సినీ నటుడు శివారెడ్డి ఆదివారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంకు రావడం జరిగింది.ఈ సందర్భంగా..శివారెడ్డి తో పాటు,సింగరేణి జిఎం,పోలీస్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో.. కలిసి,ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి.ఈ సందర్భంగా..శివారెడ్డి మాట్లాడుతూ,రానున్న దసరా ఉత్సవాలను రామగుండం ప్రాంత ప్రజలు ఎన్నడూ చూడని విధంగా.. బ్రహ్మాండమైన విధంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ ఉత్సవాలకు సినీ యాక్టర్లు,యాంకర్లు, డాన్సర్లు తదితరులు రానున్నారని తెలిపారు. రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ కూడా, ఉత్సవాలను తిలకించడానికి అధిక సంఖ్యలో రావాలని కోరారు.

# ఎంబీబీఎస్. బి డి ఎస్ కౌన్సిలింగ్ లో ఎస్సీ. ఎస్టి. బిసి లకు అన్యాయం.

**- మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను**



జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం) రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంబీబీఎస్. బి డి ఎస్ అడ్మిషన్లు కౌన్సిలింగ్ లో ఎస్ టి ఎస్ సి బి సి లకు రిజర్వేషన్లులో అన్యాయం జరుగుతుంది.%+ూ% 500 ప్రకారం అడ్మిషల్లు చేయనందున ఎస్టి ఎస్సీ బీసీ పిల్లలకు ప్రతి సంవత్సరం దాదాపు 200 ల నుండి 300.సీట్లు నష్టం జరుగుతుంది అన్నారు. మెరిట్ వచ్చి ఓపన్ కంపేటేషన్ వచ్చిన అభ్యర్థులను రేజెర్వేషన్ లో చేర్చి అ వర్గాలకు రావాల్సిన జనరల్ సీట్లను ఇవ్వకుండా అన్యాయం చేయడం జరుగుతుంది అన్నారు. జీవో నెంబర్ 500 ప్రకారం ఎంబీబీస్. బి డి ఎస్ సీట్లను బర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మీడియా సమావేశం

జడ్చర్ల సెప్టెంబర్ 20, (నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలో మాజీ మంత్రులు డా.సి.లక్ష్మారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి,అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి,నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్ మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి కామెంట్స్ఆల్మట్టి కడితే కృష్ణ నది పై ఉన్న ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారుతుంది.సాగు నీళ్లు కాదు, తాగడానికి నీళ్లు కూడా ఉండవు.అందరం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉంది.కర్ణాటక జల దోపిడిని అడ్డుకుంటాం.కర్ణాటక దోపిడితో పాలమూరు ఎడారిగా మారుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు అయింది..రెండేళ్లలో అభివృద్ధి జరగలేదు.గత పదేళ్లు అని మాట్లాడటం అలవాటు అయింది.కాంగ్రెస్ 2004 నుండి 2014 వరకు రాష్ట్రాన్ని పాలించింది..యాబై ఏండ్లు అధికారంలో ఉంది.కనీస మౌళిక వసతుల కల్పన చేయలేకపోయింది.మంచినీళ్ళు కూడా ఇవ్వలేక పోయింది.మిషన్ భగీరథ మెయింటైన్ చేయడం చేత కావడం లేదు.కాంగ్రెస్,టీడీపీ మహబూబ్ నగర్ జిల్లా కు వలసల జిల్లా అని పేరు తెచ్చారు.జిల్లా ప్రాజెక్టులు అంటేనే పెండింగ్ ప్రాజెక్టు లు అనేలాగా చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చినం.పాలమూరు ప్రాజెక్టు 90 శాతం పనులు పూర్తి అయినవి..రెండేళ్లుగా పనులు పెండింగ్ పెట్టారు.పాలమూరు



ప్రాజెక్టు పూర్తి చేసే పరిస్థితి లేదు.పాలమూరు ఎత్తిపోతల పథకం తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం.మా హయాంలో ఇరిగేషన్ కెనాల్ లకు టెండర్ కూడా పిలిచాం.ప్రభుత్వానికి టైం ఇచ్చినం.పాలమూరు ప్రాజెక్టు ను మొత్తం పడావు పెట్టేలా ఉన్నారు.పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేయాలని ఉద్యమం చేపట్టాలని నిర్ణయించినం.ప్రభుత్వానికి టైం ఇచ్చి పండుగల తరువాత కార్యచరణప్రారంభిస్తాం..బిఆర్ఎస్ హయంలో ఒక పంప్ స్టార్ట్ చేసినం..కరివెన వరకు నీళ్లు తీసుకొని రావచ్చు..రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే పంట నష్టపోయే పరిస్థితి వచ్చింది.రాష్ట్రంలో సీఎం కేవలం 16 నెలలే ఉన్నాడు. ఆరు నెలలు ఢిల్లీలో,ఇతర రాష్ట్రాల్లో ఉన్నాడు.ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు సిద్ధం అయ్యారు.

# అధికారులు ఉండరు - సిబ్బంది కనిపించరు

**- దేవస్థానాలపై పర్యవేక్షణ కరువు**
**- ఎవరి ఇష్టం వారిదే**
**- అధికారుల తీరుపై భక్తుల ఆగ్రహం**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.ఉన్నతాధికారుల పనితీరు దేవస్థానాలకు శాపంగా మారుతోంది.అధికారుల నిర్లక్ష్యం కింద స్థాయి సిబ్బందికి వరంగా మారుతోంది.పవిత్రమైన దేవస్థానాలు నిర్లక్ష్యపు నీడలో ఉండిపోతున్నాయి.కేవలం అధికారుల అలసత్వం ఉద్యోగుల అలసత్వంకు దారితీస్తోంది.ఎంతో బాధ్యతతో కూడుకున్న ఉద్యోగాలు చిన్న బోతున్నాయి.ఇదంతా కూడా పవిత్రమైన దేవాదాయ ధర్మాదాయ శాఖ కు వర్తిస్తుంది.కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో దేవస్థానాల ఉద్యోగుల పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి.కొందరు ఉద్యోగుల పనితీరుపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ శాఖ పనితీరు బాగుంది అన్న పేరు రావాలంటే అందుకు ప్రధానంగా సిబ్బంది పనితీరు బాగుండాలి.అందుకు ఉన్నతాధికారుల పర్యవేక్షణ బాగుంటేనే అది సాధ్యమవుతుంది.అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉంటే,కిందిస్థాయి పనితీరు ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర లేదు.అలా అని అందరినీ ఒకే గాటన కట్టలేము.కొందరు అధికారులు నిజాయతీగా,కష్టపడి పనిచేసే వారు ఉంటారు.అలాగే క్రిందస్థాయిలో సైతం కొందరు ఉద్యోగులు నిజాయితీగా చేసేవారు కూడా ఉంటారు.సమస్య ఏమిటంటే కొందరివల్ల మిగతా వారికీ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.అటు వంటి సమస్య మచిలీపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ లో చోటు చేసుకొంటోంది. పట్టణంలో పేరుగాంచిన దేవస్థానాలు చెప్పుకోదగ్గ స్థాయిలో వున్నాయి.అలాగే మధ్యస్థాయి,చిన్న స్థాయిలో ఉన్న దేవాలయాలు కూడా ఉన్నాయి.ఈ దేవస్థానాలకు కార్యనిర్వహణాధికారులు వున్నారు.సమస్య ఏమిటంటే అధికారులు తక్కువ,దేవస్థానాలు ఎక్కువగా ఉన్నాయి.ఒక్కొక్క అధికారికి తక్కువలో తక్కువగా 5,6 దేవస్థానాల బాధ్యతలు అప్పగించారు.కొందరికి అయితే దాదాపు పది నుండి పన్నెండు వరకు కూడా ఉన్నాయి.దీనికారణంగా దేవస్థానాల అధికారులు పూర్తి స్థాయిలో తమ బాధ్యతను నిర్వర్తించలేక పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇందులో వాస్తవం లేకపోలేదు.కొంత మంది అధికారులకు అప్పగించిన దేవస్థానాలు కొన్ని ఒకే ఊరిలో ఉంటే మరికొన్ని బహుదూరంగా వుంటున్నాయి.వీటిలోనూ కొన్ని దేవస్థానాలకు పూర్తి బాధ్యతలు అప్పగించినవి ఉండగా,మరికొన్ని ఇంచార్జి గా వుంటున్నాయి.దీనివల్ల వారీ పనితనంలో సైతం కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి.పూర్తి బాధ్యతలు ఉన్న దేవస్థనలపై నీ ఎక్కువగా దృష్టి పెట్టడం వల్ల మిగతా దేవస్థానాలపై అంత దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే ఈ విషయంలో అందరు అధికారులు ఒకే లాగ ఉన్నారని చెప్పలేము.పనిభారం కార్యనిర్వహణాధికారులపై ఎక్కువగానే ఉంది.ఇది కాదనలేని వాస్తవం.కానీ కొందరు అధికారులు పనిచేసే చోట నివాసం ఉండటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.విజయవాడ నుంచి మచిలీపట్నం కు వచ్చే వారుకూడా వున్నారు.పట్టణంలో ఒక ప్రధానమైన దేవస్థానానికి అధికారిగా ఉన్న వ్యక్తి వారానికి రెండు రోజులు వస్తే చాలా గొప్ప అని భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అలాగే మరికొందరు అధికారులు ఇంచార్జ్ బాధ్యతలు ఉన్న దేవస్థానలపై సరైన దృష్టి పెట్టడం లేదని భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీనికారణంగా ఆయాదేవస్థానాల్లో పనిచేసే సిబ్బంది ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు పనిచేస్తున్నారన్న ఆరోపణలు వున్నాయి.అధికారులు ఉంటే,ఒకలాగ లేకపోతే మరిలాగ ఉంటున్నారు.కొందరు దేవస్థానం సిబ్బంది పనితీరు పట్ల భక్తుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కొందరు సిబ్బంది కష్టపడి పనిచేస్తుంటే,మరికొందరు పని ఎగ్గొడుతున్నారు.ఈ విషయంలో ఉద్యోగుల్లోనే అసహనం వ్యక్తం అవుతోంది.పైగా కొందరు అధికారులు పనిచేయని వారికి వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారంలో ఒకరోజు ఆయా దేవస్థానాలకు ప్రాధాన్యత వుంటుంది.ఆయా రోజుల్లో రెండుపూటలా భక్తులు పెద్ద సంఖ్యలో రావటం పరిపాటి.ఈ సమయాల్లో సైతం పనిచేయని కొందరు సిబ్బంది ఉదయం గుడిలో కనిపించి,సాయంత్రం కనిపించారన్న అపవాదు ఉంది.ఒకవేళ వచ్చినా తూతూ మంత్రంగా కొద్దిసేపు ఉండి చల్లగా జారుకుంటున్నారని తోటి ఉద్యోగులే గుస గుసలాడుకుంటున్నారు.అంతే కాకుండా కొందరు ఉద్యోగులు తమకు ఉన్న రాజకీయ పరిచయాలతో అధికారులను సైతం భయ పెడుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. వీరి దెబ్బకు అధికారులు సైతం మారు మాట్లాడక పోవటం విశేషం.అన్నీ తెలిసినా చూసి చూడనట్లు వొదిలేస్తున్నారన్న విమర్శలు ఎప్పటినుండో ఉన్నాయి.అటువంటి వారికి ఈ ఓ లు సహకరించటం పట్ల భక్తులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.కానీ కొందరు ఉద్యోగులు మాత్రం కష్టించి పనిచేస్తున్నారు.ఐతే మమ్మల్ని మాత్రం గుర్తించటం లేదని వాపోతున్నారు.వీరి బాధలోనూ అర్ధం ఉంది.ఇప్పటికైనా అధికారులు బాధ్యతగా వ్యవహరించి పనిచేయని సిబ్బందిపై సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అప్పుడే దేవస్థానాలకు వచ్చే భక్తులకు సరైన సేవలు లభించే అవకాశం ఉంది.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను సన్మానించిన బాల్య స్నేహితులు!!

జన్నారం,సెప్టెంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్)
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన కిష్టపూర్ ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్ ను అదే పాఠశాలలో చదివిన వారి చిన్ననాటి బాల్య మిత్రులు ఈరోజు జన్నారం మండల కేంద్రంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు టిజిసిజిటిఏ రాష్ట్ర సెక్రెటరీ జాడి



శంకరయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బంద్ర లక్ష్మణరావు,పీడీ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రేణి రాజయ్య,నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య మోహన్ నాయక్,మంచిర్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు ఎండి ముస్తఫా,తాజా మాజీ సర్పంచ్ ఫోరం జన్నారం మండల అధ్యక్షులు జాడి గంగాధర్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మామిడి శంకర్,భూలక్ష్మి పాల్గొనడం జరిగింది.

# దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి బాపూజీ

నేరడిగొండ సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన డా,కొండ లక్ష్మీన్ బాపూజీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి మాట్లాడుతూ ప్రత్యేక స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా



నిరంతరం ప్రజాసేవ కోసం తపించారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో 1915 సెప్టెంబరు 27న జన్మించిన కొండా లక్ష్మణ్ న్యాయవాద విద్యను అభ్యసించారు నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారుఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ -వాసవి వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్
హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్యకి అన్నదాన కార్యక్రమం చేసినచో పుణ్యఫలము వచ్చును ఈ అమావాస్య సంవత్సరంలో వచ్చు అన్ని అమావాస్యల కన్నా అతిపెద్దది దీన్నే పెద్దల అమావాస్య అని కూడా అంటారు (మహాలయ పక్షాలు, పితృపక్షాలు) ఈ అమావాస్యనాడు అన్నదానం చేస్తే తమ పెద్దలకు అందుతుందిఅని ఒక నానుడి దాతలకు మరియు వాసవి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున ఆహ్వానం పలుకుతున్నాము ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతల సహకారంతో ఆకలికి కులం మతం ఏదీ లేదు శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ముందు 600 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ ఈ కార్యక్రమంలో చీదెళ్ళ గోపాలరావు భార్య సుశీల రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరుగంటి నరసింహారావు జెడ్ సి రామ్ నరేష్ దాస నాగేశ్వరావు బూరుగు శ్రీనివాసరావు ఉప్పలంచు సతీష్ స్వామి గోపి మాసెట్టి చిరంజీవి వెచ్చ మాధవ్ అత్తలూరు నరసింహారావు జూలకంటి శ్రీనివాసరావు చేపూరి లక్ష్మణరావు (మహేష్ వీడియో) చేపూరి నరసింహారావు కనమర్లపూడి మురళి గుడిపాటి ప్రవీణ్ కరాలపాటి నరేందర్ దోర్నాల దయాకర్ రఘు చిలంచర్ల గీత ఆనంద్ చల్లా నిత్యశ్రీ కరాలపాటి ఈశ్వరమ్మ సోమిశెట్టి స్రవంతి సురేష్ ఆకుల రాము తమన సుజాత అపర్ణ రాజేశ్వరి స్వాతి శ్యామల తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ 72 లక్షల 115 రూపాయల చెక్కులు పంపిణీ.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ %ు% మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలోని మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 72 లక్షల 115 రూపాయల చెక్కులనుపంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సైదులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నేరేడుచర్లవ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, పాల్వాయి కృష్ణమూర్తి జానల్దిన గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,



తాసిల్దార్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, లబ్ధిదారులు తదితరులుపాల్గొన్నారు.

# మున్సిపాలిటీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 50 ఫీట్స్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 / నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 50 ఫీట్స్ రోడ్డు శ్రీసరస్వతిశిశుమందిర్ వద్ద రోడ్డు వెడల్పు యధాతథంగా "నక్ష"లో ఉన్నట్లు ఎటువంటి ఒంపులు లేకుండా 50 ఫీట్స్ వెడల్పు ఉండేట్లు నిర్మాణం చేస్తూ విద్యానగర్ బిటి రోడ్డుకు అనుసంధానం చేయాలని తూర్పువైపు %=%3 కెనాల్ మీదుగా జాతీయ రహదారి 163 కి అనుసంధానం చేయాలని శిశుమందిర్ వద్ద రోడ్డుపై అక్రమనిర్మాణాన్ని తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలోమెరుగుపరిచి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని 2,3,9,10 వార్డుల ప్రజానీకం, 50 ఫీట్స్ రోడ్డు పరిరక్షణ సమితి సభ్యులు పురకమిషనర్ ఎ అశోక్ రెడ్డికి



వినతిపత్రం సమర్పించారు వినతి పత్రం అందించిన వారిలో 50 ఫీట్స్ రోడ్డు పరిరక్షణ సమితిసభ్యులు బెల్లంకొండ శేఖర్ , పట్టణ పుర ప్రముఖులు కొణతం సీతారాంరెడ్డి ఎంబీఏ, గుండా సత్యనారాయణ, బట్టు మధు,ఇంజమూరి రాజేష్,, వెంకన్న, శ్రీనివాస్, సత్యనారాయణ , ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

నేరడిగొండ సెప్టెంబర్ 21(నిజం చెపుతాం ) నేడు బోథ్ పట్టణ కేంద్రంలో బోథ్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం బోథ్ లో ఆయన వర్ధంతి నిర్వహించారు ఆయన విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. నిబద్ధత, నిజాయితీ కలిగిన ఇలాంటి నాయకులు ఉండడం చాలా అరుదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మెరుగు భోజన్న, మాజీ అధ్యక్షుడు బిట్లింగ్ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మాసం అనిల్, చందు, పోశెట్టి, దయాకర్, సురేందర్, దాసు, కిరణ్, జక్కుల వెంకటేష్, శేఖర్ నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉమేష్,మాజీ ఎంపీటీసీ కుర్మే



మహేందర్,షేక్ రజియా బేగం నాసర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ అబ్రర్, ఆత్మ డైరెక్టర్ గడ్డల నారాయణ, అబుద్, రహిమొద్దీన్ నాయకులు మహమూద్, బారె నాగేందర్ ,బొజ్జా సాయన్న, అచ్యుత రెడ్డి, రహిమొద్దీన్ గడ్డం సురేందర్, యండి సద్దాం, అబ్దుల్ హసీబ్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి..

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను, పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్. అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు. సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని అన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్, సతీష్, రమేష్, అక్షయ్, ఖలీం, షైక్ రబ్బానీ, షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పాట షూటింగ్ లో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం



గరిడేపల్లి సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం వారు సిద్దిపేట జిల్లా ములుగు మండలం కోక్కండ గ్రామంలో బతుకమ్మ పాట సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పులు బృందం వారు డప్పుల దరువులతో అలరించారనీ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ అన్నారు. ఆదివారం రోజు ప్రజకవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న తో కలిసి షూటింగ్ లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రములో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి కలిగిన పండుగలో మా బృందానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, మరియు అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ కీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పోగ్రామ్ లో డప్పులు బృందం సభ్యులు కల్పనా, స్వరూప, నాగమణి, చంద్రకళ, శోభన్, రాణి, ధనమ్మ, రజిత, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పచ్చ వేదాన్షి కి జన్మదిన శుభాకాంక్షలు.

**- వేదాన్షి జన్మదిన సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి స్వెటర్స్ పంపిణీ.**
**- దాతలు లయన్స్ క్లబ్ సభ్యులు రావులపల్లి ప్రసాద్.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 21/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారి పచ్చ వేదాన్షి జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సమాజ సేవే ధ్యేయంగా పట్టణానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతుల మనవరాలైన పచ్చ వేదాన్షికి ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ ఆఫీసు నందు క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రావులపల్లి ప్రసాద్ గారి సౌజన్యంతో మున్సిపాలిటీ సిబ్బంది 45 మందికి స్వెటర్స్ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవెల్లి అశోక్ రెడ్డి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ రావులపల్లి ప్రసాద్ గారు ప్రతి సంవత్సరం మున్సిపల్ సిబ్బంది కి తన సహకారంతో ఇలాంటి సేవా దృక్పథంతో అనేక అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వారి మనవరాలు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ మున్సిపల్ సిబ్బంది అందరి తరపున వేదాన్షికి జన్మదిన శుభాకాంక్షలు ఆశీస్సులను తెలియజేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, బట్టు మధు చల్లా ప్రభాకర్ రెడ్డి ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి సుంకర ప్రదీప్తి క్రాంతి కుమార్ కందిబండ శ్రీనివాస్ జిలకర రామస్వామి సీనియర్ సభ్యులు గుండా సత్యనారాయణ చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకటరెడ్డి బసవ కోటేశ్వరరావు తక్కెల నాగార్జున మున్సిపల్ కార్యాలయంలో పనిచేయుచున్న ఉద్యోగులు సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు

## యువతను అలరించిన గుస్సాడి నృత్యం, బాసరలో సాంస్కృతిక సమ్మేళనానికి నాంది



(సెప్టెంబర్ 21 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం) బాసర ట్రిపుల్ ఐటీలో గుస్సాడి నృత్యం ఆకట్టుకుంది. ఆర్జీయూకేటీ బాసర ప్రాంగణంలో స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కనక సుదర్శన్ బృందం గుస్సాడి నృత్యం ప్రదర్శించింది.రంగుల రంజితమైన దుస్తులు, డప్పుల శబ్దాలతో చేసిన ప్రదర్శన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఉత్సాహపరిచింది. ఈ నృత్యం చూసిన వారికి పల్లె వాతావరణం గుర్తుకు వచ్చింది. సుమారు వెయ్యి మంది విద్యార్థులు, అధ్యాపకులు ఈ నృత్యాన్ని చూసి ఆనందించారు.0ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడారు. గుస్సాడి వంటి ఆదివాసీ కళలు మన వారసత్వం అని, వాటిని కాపాడటం అవసరం అని ఆయన తెలిపారు. ఇలాంటి కళలను విశ్వవిద్యాలయాలకు తీసుకువస్తూ విద్యార్థులకు సంస్కృతి పట్ల అవగాహన కల్పిస్తున్న స్పిక్ మెకే పాత్రను అభినందించారు. ఆర్జీయూకేటీలో వాలంటీర్లు తమ కృషి ద్వారా ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని చెప్పారు.

## ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ సెప్టెంబర్ 21(నిజం చెపుతాం ) ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తమ నివాసంలో ఇటీవలే అదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయూల జాబితాలో ఎన్నికై ఎన్నికైన జాదవ్ అంబారావు ఏహెచ్ఎస్ కుంటాల గారికి ఈ రోజు తమ నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఈలాంటి అవార్డులు తీసుకోవడం తో ప్రతి ఒక్క ఉపాధ్యాయయునికి గర్వంగా ఉంటుందన్నారు వీరితో పాటు మండల నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్. మండల అధ్యక్షులు అల్లూరి శివారెడ్డి సురేందర్ జాదవ్.రాథోడ్ నారాయణ. గెర్జామ్ మాజీ ఎంపీటీసీ శుద్ధవర్ వెంకటేష్.మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం







హుజూర్ నగర్ సెప్టెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గా నామకరణం నామకరణం చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు ఆదివారం ఆయన హుజూర్నగర్ పట్టణంలో ఇటీవల మరణించిన గెల్లి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతారని,దానివల్ల వారి రాష్ట్రంలో ముంపుకు గురయ్యే ప్రాంతం పెరగటంతో భూ సేకరణ చేసేందుకు బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయని, దానిని ఆధారం చేసుకుని కొంతమంది రాష్ట్రంలో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడం అనేది సుప్రీంకోర్టు పరిధిలో ఉందని,2017 నుండి కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తున్నదని, కానీ ఇట్టి విషయం సుప్రీంకోర్టు వ్యతిరేకించడం వల్ల పెండింగ్ లో పడిందని, కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంపు విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తున్నదని, ఈ విషయమై సుప్రీం కోర్ట్ లో వాదనలు వినిపించేందుకు సోమవారం రాత్రి ప్రముఖ సీనియర్ అడ్వకేట్ లతో ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు.కర్ణాటక,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణ, గోదావరి నీటి హక్కులు తెలంగాణకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని, కానీ గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ నీటి హక్కులు కాల రాయడం జరిగిందని, కృష్ణా నదిలోని 811 టి.ఎం.సి లలో తెలంగాణకు 299 టిఎంసిలు,ఆంధ్రకు 512 టీఎంసీలు కేటాయించేలా గత పాలకులు లిఖితపూర్వకంగా ఒప్పందాన్ని రాసుకున్నారని, కానీ తాము ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఇది ఆమోదితం కాదని కృష్ణా ట్రిబ్యునల్ లో వాదనలు వినిపించామని, మరల వచ్చేవారం మరోసారి వాదనలు వినిపించబోతున్నామని తెలిపారు కాళేశ్వరం ప్రాజక్టు గత పాలకుల హయాంలోనే డిజైన్ చేసి, నిర్మించారని ,అలాగే వారి హయాంలోనే కూలిపోయిందని, కాళేశ్వరం నుండి నీరు ఇవ్వకపోయినా తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ విస్తీర్ణం పెరిగి,ఉత్పత్తి పెరిగిందని అన్నారు.కాళేశ్వరంపై విజిలెన్స్,జ్యుడీషియల్,ఎన్ డి ఎస్ ఎ నివేదికల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించేందుకు ఎన్ డి ఎస్ ఏ, జల నిపుణుల ద్వారా ఎలా పునరుద్ధరణ చేయాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, డాక్టర్ వైయస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టులను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారని, వాటిని పునః ప్రారంభించేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని మంత్రి తెలిపారఈ ప్రాంతం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా ఏడు సంవత్సరాలు పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని, ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు పాలకీడు మండలం జాన్ పహాడ్ లో జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి వచ్చానని,డిసెంబర్ 31 నాటికి ఆ ప్రాజెక్టు పూర్తి చేసి 10,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారుచింతలపాలెం మండలం వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కాల్వ చివర భూములు 53000 ఎకరాలకు సాగు నీరు అందించేలా పనులు జరుగుతున్నాయని, అలాగే దొండపాడు లో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 14000 ఎకరాలకు నీరు అందుతుందని ఈ నీరు పులిచింతల ప్రాజెక్టులో విద్యుత్తును తయారు చేసిన తర్వాత సముద్రంలో కలిసే నీటిని ఎత్తిపోసి 14 వేల ఎకరాలకు సాగునీటి అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారుహుజూర్నగర్ పట్టణంలో 7 50 కోట్లతో జూనియర్ కాలేజ్,4:50 కోట్లతో డిగ్రీ కాలేజ్,8 కోట్లతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,7 కోట్లతో ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం, 2120 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు,6 కోట్లతో ఐటిఐ కాలేజ్ బిల్డింగ్,40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ బిల్డింగ్, ఎక్విప్మెంట్ కొరకు మంజూరు చేసానని తన పర్యటనలో భాగంగా ఆదివారం వీటన్నిటిని పరిశీలించి వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించడం జరుగుతున్నదని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు

## ద్విచక్ర వాహనం నడిపితే బాధ్యత తల్లిదండ్రులదే



( సెప్టెంబర్ 21 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం): మైనర్ డ్రైవింగ్‌కు చెక్ పెట్టేందుకు నిర్మల్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన ఇబ్బందులను వారికి వివరించారు.నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, మైనర్లకు ద్విచక్ర వాహనం ఇవ్వడం వల్ల వారికి, ఇతరులకు కలిగే ప్రాణ నష్టం గురించి పోలీసులు స్పష్టం చేశారు. రెండోసారి మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కౌన్సెలింగ్‌లో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నడిపితే బాధ్యత తల్లిదండ్రులదే



( సెప్టెంబర్ 21 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజాం చెపుతాం): మైనర్ డ్రైవింగ్‌కు చెక్ పెట్టేందుకు నిర్మల్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన ఇబ్బందులను వారికి వివరించారు.నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, మైనర్లకు ద్విచక్ర వాహనం ఇవ్వడం వల్ల వారికి, ఇతరులకు కలిగే ప్రాణ నష్టం గురించి పోలీసులు స్పష్టం చేశారు. రెండోసారి మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కౌన్సెలింగ్‌లో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కపెల్లిగూడా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం!!







జన్నారం, సెప్టెంబర్ 21,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని అక్కపెల్లి గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య పిల్లల హాస్పిటల్ డాక్టర్ గోవర్ధన్ రెడ్డి డిసిఎచ్ పిల్లల వైద్య నిపుణులు మరియు హాస్పిటల్ యాజమాన్యం మగ్గిడి తిరుపతి పాల్గొన్నారు. డాక్టర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.మరియు హాస్పిటల్ యాజమాన్యం మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ ఆదిత్య పిల్లల హాస్పిటల్ లో 24/7 వైద్య సేవలు అందిస్తున్నామన్నారు, అక్కపెల్లి గూడ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం క్యాంప్ ఏర్పాటు చేస్తాం అని ఈ సందర్భంగా వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,పిల్లల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పేరెంట్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమాదేవి ఆదిత్య పిల్లల హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిబేట్ కాంపిటీషన్లో నారాయణపేట నారాయణ పాఠశాల విద్యార్థుల సత్తా



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( నిజం చెపుతాం)షాద్నగర్ పట్నంలో మాగ్నెట్ మరియు నారాయణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వహించిన డిబేట్ కాంపిటీషన్లో నారాయణపేట మరియు షాద్నగర్ విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలో నారాయణపేట విద్యార్థులు మొదటి బహుమతిని గెలుచుకున్నారు ఈ కార్యక్రమానికి జడ్జిగా వ్యవహరించిన జియారుద్దీన్ విజేతలకు బహుమతి అందించారు అనంతరం కరస్పాండెంట్ వాజిద్ పాషా మాట్లాడుతూ కార్యక్రమం వల్ల విద్యార్థుల యొక్క శక్తి సామర్థ్యాలను బయట తీయవచ్చు మరియు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అని పాఠశాల పరస్పాండెంట్ వాజిద్ పాషా అన్నారు ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఆసిఫ్ నారాయణపేట్ చెందిన వైస్ ప్రిన్సిపల్ భరత్ కుమార్ ఉపాధ్యాయులు పూజ తదితరులు పాల్గొన్నారు. ఈ విధమైన కార్యక్రమంలో పాల్గొన్నందుకు నారాయణపేట శ్రీ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ జి సరిత ఆనందం వ్యక్తపరిచారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నారాయణపేట పట్టణంలో ఎం పీ డీకే అరుణ చేతుల మీద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల వితరణ

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( నిజం చెపుతాం) నారాయణపేటలో డీకే అరుణ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వితరణ కార్యక్రమం బిజెపి కార్యకర్తలు నిర్వహించారు. ఈ చెక్కులను కొల్లంపల్లికి చెందిన అనంతమ్మ కు 22,500 ఊట్కూర్



మండలం పెద్దపొరల చెందిన సాయన్నకు 9,000/ నారాయణపేట మండలం ఎట్లాస్పూర్ గ్రామానికి చెందిన భీమ్ శెప్ప 23,500/ చెక్కులను డి కె అరుణ చేతుల మీద ఇవ్వడం జరిగింది. ఇట్టి చెక్కులను రావడానికి డీకే అరుణమ్మ కృషి ఎంతో ఉందని పార్టీ సభ్యులు తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాదూరంగా రెడ్డి, నందు నామాజీ, సత్తి యాదవ్ ఇతర పార్టీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం,మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో భద్రపద మాస మహాలయ అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి, బిక్షపతి, రాజగోపాల చారి, శ్రీనివాస్, విజయ్,ప్రశాంత్,పవన్, చోల్లేటి బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,ప్రణవ్,రోహన్, పాలేర్ల గోపి,సతీష్, శ్రీనివాస్, దాసోజు ప్రవీణ్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర ,శామీర్పేట్ హనుమంత్ రెడ్డి, ఆకుల ఋషికేష్ నామ శ్రవణ్, శరత్,శ్రీనివాస్ గౌడ్, దువ్వ రమేష్,కృష్ణ రెడ్డి,పాలకూర్ల శ్రీనివాస్,



నటరాజ్ సాగర్ ప్రవీణ్ కృష్ణ రెడ్డి,జగన్,యాపురం శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి నర్సింహా చారి,తీగ విట్టల్ రావు నర్సింగ్ రావు,తురాయి దాస్, మహేష్, జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్, వెంకటయ్య,కుమార్ భాస్కర్ చారి, పాపయ్యగౌడ్, గురువయ్య గౌడ్, రాజు, సందీప్, మహేష్ కుమార్,భవాని శంకర్, లక్ష్మణ్,సంతోష్ కుమార్, బంటి, శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్, యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మారినేని ఫణీంద్ర

**- భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పేద మధ్య తరగతి వాసులకు వైద్య సేవలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజంచెపుతాంభారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ను ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బెతి సుభాష్ రెడ్డి ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి భారతమాత చిత్రపటానికి పూలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, తలసీమ వ్యాధిగ్రస్తుల చేయూత కోసం ఏర్పాటుచేసిన ఈ యొక్క రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు వచ్చి రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవాపక్షం లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని జన్మదిన వేడుకలు అట్టహాసంగా కాకుండా పేద మధ్యతరగతి కుటుంబీకులకు వైద్య సేవలు వారికి అందించాలని నరేంద్ర మోడీ తెలిపారు అందుకే అందులో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తారీకు వరకు డివిజన్లోని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు ఆదివారం దాదాపు 72 మంది



రక్తదానం చేశారని వారికి భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వక నమస్కారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి గారు, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ నామ శ్రవణ్ గారు, కోశాధికారి దువ్వల రమేష్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్ యువమోర్చా నాయకులు ఆకుల రిషికేష్ ఆడెపు రమేష్ సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి మీసాల జంగయ్య గౌరిగ వెంకటేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మద్దెల పద్మ మంగ శరత్ ముదిరాజ్ స్రవంతి వెంకట్ సాయి ముదిరాజ్ జయరాం నవీన్ అరుణ్ అభిరామ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బుక్స్ నిత్యవసర సరుకుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) ఎస్ అండ్ పి గ్లోబల్ ఫౌండేషన్ స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ సాయిబాబా కాలనీ మూసి కాలువ దగ్గర బుడగ జంగాల స్లం కాలనీ లోని వందమంది పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పుస్తకాలు పెన్సిల్స్ అలాగే వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు బియ్యము పిండి కందిపప్పు ఉప్పు కారం పసుపు నూనెలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్పీ గ్లోబల్ టీం లీడర్ రాకేష్ స్మైల్ ఆల్వేస్ డైరెక్టర్ కోడి సుధామనుడు మాట్లాడుతూ



బుడగ జంగాల కాలనీకి మా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు వాలంటరీ వీక్ లో భాగంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ బి గ్లోబల్ టీం స్మైల్ ఆల్వేస్ టీం తో పాటు బుడగ జంగాల అధ్యక్షుడు ఈరప్ప ఉపాధ్యక్షుడు వీరేశం కార్యదర్శి కృష్ణ తోపాటు బుడగ జంగాల కుటుంబాలు పాల్గొన్నారు ఈ సందర్భంగా బుడగ జంగాల అధ్యక్షుడు వీరప్ప మాట్లాడుతూ ఎస్ అండ్ పి గ్లోబల్ టీంకు స్మైల్ ఆల్వేస్ టీమ్ కు ధన్యవాదాలు తెలియజేశారు బుడగ జంగాల మా కాలనీ అభివృద్ధికి పాటుపడుతున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డికి ఉప్పల్





నాచారం డివిజన్ ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శాంతి సాయి జయశేఖర్


# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన ఆడే గజేందర్

నేరడిగొండ సెప్టెంబర్ 21(నిజం చెపుతాం) బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బోథ్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆడే గజేందర్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ మేము కళలో కూడా ఇళ్ళు కట్టుకుంటామని అనుకోలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మా కళను సహకారం చేసిన రేవంతన్నకు ధన్యవాదాలు తెలిపారు పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ సంబరాలు జరుగుతున్నాయి అని, ఇటీవల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ని కలిసి బోథ్ నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, నాయకులు, గొర్ల రాజు యాదవ్. నాయకులు ఉమేష్.కార్యకర్తలు పాల్గొన్నారు

# మట్టి రోడ్లను మరమ్మతు చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**- తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు**

ఊర్కొండ న్యూస్ 21 నిజం చెపుతాంఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామ పంచాయతీలకు దూరంగా,ఎలాంటి అభివృద్ధి నోచుకొని ఉన్నటువంటి తండాలు కూడా అభివృద్ధి చెందాలని,వర్షాకాలంలో గుంతలు గుంతలు గా ఉన్నటువంటి రోడ్లను బాగుచేయాలని గొప్ప ఆలోచనతో తండాలకు కూడా రోడ్డు సౌకర్యాలు ఉండాలని సొంత జె సి పి తో ఈరోజు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎం జె ఆర్) ఆధ్వర్యంలో జకినాలపల్లి గ్రామపంచాయతిలో భాగమైనటువంటి మట్టం తండా నుండి అమ్మపల్లి తండా వరకు మోరం వేయించడం జరుగుతుంది. తండాలను తనదృష్టిలో పెట్టుకొని ఎలాంటి పదవులు లేకున్నా ప్రజలు బాగుండాలని మా కొరకుబి అహర్నిషలు కష్టపడుతున్న



ప్రజానాయకుడు మా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్న గారికి ఋణపడి ఉంటామని తండా, నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కోదాడ శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమంలో అన్నదానం

**- సామాజిక సేవలో ఆర్టీఐ కార్యకర్త మిడిసినమెట్ల సతీష్.**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, 21/ నిజం చెపుతాం న్యూస్ :మహానీయుల స్ఫూర్తితో యువత సమాజ సేవలో ముందుకు రావాలని ఆర్టీఐ కార్యకర్త, జర్నలిస్ట్ మిడిసినమెట్ల సతీష్ అన్నారు. ఆదివారంకోదాడ లో శనిగల రాధాకృష్ణ అమ్మానాన్న అనాధ ఆశ్రమం లో ఆదివారం సామాజిక కార్యకర్త ఆర్టీఐ నేరేడుచర్ల మండలం అధ్యక్షులు మిడిసినమెట్ల సతీష్, సోదరుడు వేణు తో కలిసి అనాధ పిల్లలకు మరియు పెద్దలు కు తన వంతు సహకారం తో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సామాజిక కార్యకర్త సతీష్ మాట్లాడుతూ యువత మానవసేవే మాధవసేవ అనే దృక్పధంతో తమ వంతు సహాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం పేదలకు అందించాలన్నారు. యువత సామాజిక సేవలల్లో పాల్గొనాలని, పుట్టినరోజు కార్యక్రమాలు,వివిధ కార్యక్రమాలు అనాధ ఆశ్రమాలలో చేసుకుంటే పేదలకు సహాయం చేసినవారమవుతామ్మన్నారు. యువత ఈ రోజుల్లో చెడు వ్యసనాలకు దుష్ట ఆలోచన నేరాలు డ్రగ్స్ బానిస అవుతున్నారని యువత సమాజసేవ



కార్యక్రమాలవైపు మరలాలని కోరారు. అనాధ ఆశ్రమాలకు ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేసి వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఇలాంటి కార్యక్రమాలకి ముందుకు వచ్చి ఎవరైనా ఆశ్రమంలోని దివ్యాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందన్నారు. అన్నదాన కార్యక్రమం చేసిన మిడిసినమెట్ల బ్రదర్ కు ఆశ్రమం తరపున అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

**- కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి.**

**- తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ డిమాండ్ చేశారు.**

నిజం చెబుతాం సెప్టెంబర్ 21 ఇల్లందు రూరల్

గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆదివారం కేసముద్రం మండలం సబ్స్టేషన్ తండా ఎస్టీ కాలనీలో గుగులోతు కెస్య నాయక్ అధ్యక్షతన జరిగిన గిరిజన సంఘం సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని



ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు జాటోత్ వెంకన్న నాయక్, బానోత్ వీరు నాయక్, గుగులోతు పార్వతి, బానోత్ వీరన్న నాయక్, వాంకుడోత్ ద్వాల్యా నాయక్, బానోత్ ధర్మానాయక్, పొట్ట నాయక్, గుగులోతు కాంతి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో అమావాస్య అన్న ప్రసాదం

చౌటుప్పల్,సెప్టెంబర్21(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో అమావాస్య చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో



అన్న ప్రసాదం పంపిణీ చేయడం మా ఆర్యవైశ్యులకు సంతోషం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్ గుప్తా,సోమవారం సత్తయ్య,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,తడకమళ్ళ శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్,దాచేపల్లి శ్రీనివాస్,శోభన్ బాబు,నీల రమేష్,నీల సత్యనారాయణ,ఉప్పల కృష్ణ,గజ్జల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాతులోతు దస్సి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





అడవిదేవులపల్లి సెప్టెంబర్ 21(నిజం న్యూస్) మండలంలోని గోనియా తండ గ్రామపంచాయతీకి చెందిన పాతులోతు దస్సి ఈనెల 11వ తేదీన యూరియా బస్తా కోసం క్యూ లైన్ లో నిలబడి యూరియా దొరకక జరిగిన తోపులాటలో కింద పడిపోయి తొంటి ఎముక ఎరిగి నలగొండలో ఒక ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.కాగా సంఘటన జరిగిన రోజు వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చరవాణిలో సంభాషించి,ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆదివారం గోనియా తండా గ్రామానికి చేరుకొని పాతులోతు దస్సి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు ఇప్పటికైనా చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి,రైతులు పడుతున్న గోసను చూసైనా యూరియా బస్తా కోసం ప్రాణాలు పోతున్న తరుణంలో వెనువెంటనే అందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తించారు.అలాగే దస్సి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తక్షణమే 5 లక్షల ఎక్స్గ్రేషియాను సైతం ప్రకటించి, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం తక్షణ ఆర్థిక సహాయం 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి వెంట మాజీ జడ్పిటిసి కుర్ర సేవ్య నాయక్,మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, పాతులోతు స్వామి నాయక్,కుర్ర బీమా నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

**- దేవాలయ ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్**



చౌటుప్పల్,సెప్టెంబర్21 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి నెలలో అమావాస్య సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.భక్తుల నుండి కూడా విశేష స్పందన లభిస్తుందని,వారికి స్వామివారి ఆశీస్సులు ఉండి ఆయుఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీశైలం గౌడ్,మంచికంటి భాస్కర్,బొబ్బిల్ల రాజు ముదిరాజ్,మునుకుంట్ల సత్యనారాయణ,సోమారపు సత్తయ్య,సిలివేరు శ్రీశైలం,గుజ్జల రవీందర్ రెడ్డి,ఉప్మాగుల రమేష్,ఎర్రోజు యజ్ఞమాచారి,బత్తుల రమేష్,ఉడుగు శ్రీను,ఉడుగు నరసింహ,రాజాపేట శివ చారి,వీరమల్ల యాదయ్య,చెవగొని మహేష్ గౌడ్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని వాళ్ళు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదం

**- తెలంగాణలో ఇల్లు, ఆంధ్రాలో మూడు స్టేర్లు కట్టుకున్న నువ్వు కూడా మాట్లాడే వాడివా, స్థానిక టిఆర్ఎస్ నేతపై మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ఫైర్**



అడవిదేవులపల్లి :సెప్టెంబర్ 21(నిజం న్యూస్)టిఆర్ఎస్ గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల లో ఒక్క కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన సంవత్సరం నరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని కొన్ని సాంకేతిక కారణాల వల్ల అది ఆలస్యమైందని మిగతా వారికి కూడా అర్హులైన అందరికీ తొందరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని స్థానిక మండల టిఆర్ఎస్ నాయకుడి లాగా తెలంగాణలో ఒక ఇల్లు,ఆంధ్రాలో మూడు స్టేర్లు కట్టించుకోలేదని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీను ఆరోపించారు. తమ ప్రభుత్వం పేదలకు పెద్దపీట వేస్తుందని, అలాగే మహిళలకు కూడా పెద్దపీట వేస్తుందని అన్నారు. యూరియా కోసం మృతి చెందిన పాత లోతు దస్సి మృతిని కూడా రాజకీయంగా కుట్ర చేశారని ఆరోపించారు. ఇదే విషయమై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మృతి చెందిన మహిళా రైతు గురించి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం, తమ పార్టీ బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటుందని,, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు, కుర్ర అశోక్ నాయక్, పిల్లి చిరంజీవి, పసుపులేటి శ్రీనివాస్, పెద్దింటి రామ్మూర్తి, మరియు కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే





**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చౌటుప్పల్,సెప్టెంబర్21 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 9వ విడుత ఉచిత కంటి వైద్య శిబిరానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు.వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు.అక్కడే అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఫీనిక్స్ ఫౌండేషన్,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ ప్రజలు హాజరయ్యారు.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 8 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 5789 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,1248 మందికి కంటి ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ "ఓజి" సినిమా మొదటి టికెట్ కు వేలం పాట





**- రికార్డు స్థాయిలో రూ. 1,29,999/-లకు మొదటి టికెట్ దక్కించుకున్న ఆముదాల పరమేష్**

చౌటుప్పల్,సెప్టెంబర్21 (నిజం చెపుతాం): ఈ నెల 25న విడుదల కానున్న పవన్ కళ్యాణ్ "ఓజి "సినిమా బెనిఫిట్ షో మొదటి టికెట్ కు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీనివాస 70%ఎఎ% థియేటర్ లో ఆదివారం వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాట కార్యక్రమానికి జబర్దస్త్ నటుడు వినోద్ కుమార్(వినోదిని)ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో పవన్ కళ్యాణ్ అభిమాని ఆముదాల పరమేష్ రికార్డు స్థాయిలో 1,29,999/- రూపాయలకు వేలంపాటలో మొదటి టికెట్ ను దక్కించుకున్నారు.మొదటి టికెట్ కోసం వెచ్చించిన ఈ డబ్బును జనసేన పార్టీ కార్యాలయానికి అందజేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జబర్దస్త్ మాట్లాడుతూ.. చాలాచోట్ల సినిమా మొదటి టికెట్ వేలం పాటలు జరిగాయి.కానీ ఈ స్థాయిలో ధర పలకడం చౌటుప్పల్ లోని పవన్ కళ్యాణ్ అభిమానులు సత్తా చాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి,తోర్పునూరి లింగస్వామి,మర్ల శ్రీశైలం, ఎంఎస్ఆర్ రవి,ఎండి రెహాన్,నందగిరి నందకిషోర్ మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి కార్యక్రమం



చౌటుప్పల్,సెప్టెంబర్21 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా చిన్న కొండూరు కమాన్ వద్ద గల ఆయన కాంస్య విగ్రహానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ..తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ,సామాజిక తెలంగాణ పరితపించిన వ్యక్తి "ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ"అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఐదు దశాబ్దాల క్రితమే తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహోన్నతమైన వ్యక్తి అని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన తుది శ్వాస వరకు పోరాడరాన్నారు.పీడిత ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి,వారికోసం పాటుపడ్డాడని కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నిజం చేసినప్పుడే వారికి మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,మాజీ ఎంపీటీసీ గోశిక కరుణాకర్,మాజీ చేనేత సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్,గోశిక రవీందర్, అమృతం దశరథ,గుర్రం నరసింహ,కర్నాటి శ్రీశైలం కడవేరు వెంకటేశం,గుర్రం వెంకటేశం,బడుగు అంజయ్య,గోశిక అంజయ్య, పిల్లలమర్రి అశోక్,బడుగు జయప్రకాష్,తడక కోటేశ్వర్,గుర్రం పాండురంగం,గోశిక ధనంజయ,క్లాత్ మర్చంట్ అధ్యక్షులు కర్నాటి శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో అమావాస్య అన్న ప్రసాదం



చౌటుప్పల్,సెప్టెంబర్21(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో అమావాస్య చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం మా ఆర్యవైశ్యులకు సంతోషం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్ గుప్తా,సోమవారం సత్తయ్య,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,తడకమళ్ళ శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్,దాచేపల్లి శ్రీనివాస్,శోభన్ బాబు,నీల రమేష్,నీల సత్యనారాయణ,ఉప్పల కృష్ణ,గజ్జల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాబు గారి13వ వర్ధంతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నందు యాదాద్రి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి,కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా నాయకులు భువనగిరి నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల వారికోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి భువనగిరి ఐటిఐ తీసుకోవచ్చిన మహానుభావుడు అమాలీల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం ఎంతగానో తపించి వారి యొక్క అభివృద్ధికి కృషి చేశారు తెలంగాణ రాష్ట్రం కోసం1969 తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని రాజీనామా చేసి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చినాడు తెలంగాణ వచ్చేవరకు ఎలాంటి పదవిని తీసుకోకుండా పోరాటం చేసిన నిస్వార్థ అభ్యుదవాది అందరు కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కొరకు అందరం కలిసి పని చేయాలని నిస్వార్థంగా ఎలాంటి లాభాపేక్షలు లేకుండా ప్రజల కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి,రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ పిట్టల బాలరాజ్,యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్,టౌన్ సేవా అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్ జితేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ తదితరులు పాల్గున్నారు.

# శ్రీ ఆర్.కె హాస్పిటల్ ఆధ్వర్యంలో 124వ ఉచిత మెగా వైద్య శిబిరం

**- ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు**

**- ఆర్.కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్**






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 124వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చావా ఫౌండేషన్ మరియు కోట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామం నందు నిర్వహించారు మరియు కోట ఫౌండేషన్ మెంబర్స్ కె.విజయ్,మరి కుమారుడు,కే.అజయ్ మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తుర్కపల్లి మండల ఎస్.హెచ్.ఓ తాకుద్దిన్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు డాక్టర్ రాజ్ కుమార్ తీసుకున్న దీర్ఘకాలిక వ్యాధులు వాటి కొరకు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి క్షుణ్ణంగా వివరించారు, ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఉచితంగా వైద్యం పట్ల అవగాహన కల్పించడం చాలా మంచి ఆలోచనలని ఈ విధంగా గ్రామ ప్రజల కొరకు ఆలోచించి వారికోసం ఉచితంగా మధ్య శిబిరాలు నిర్వహిస్తున్నందుకుగాను డాక్టర్ గారిని అభినందించారు, తదనంతరం గ్రామ ప్రజలకు బిపి షుగర్ బిఎండి మరియు న్యూరోపతి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు150 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ రాజకుమార్ తెలియజేశారు.

# తెలంగాణ ప్రజలు కు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



జడ్చర్ల సెప్టెంబర్ 21, (నిజం చెపుతాం) "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని, మహిళలు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని కోరారు. బతుకమ్మ తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, సిరులు కురిపించాలని అన్నారు. ఈ పండుగ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అందరూ కలిసిమెలిసి, ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలందరూ బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మానుకోట పట్టణంలో పడకేస్తున్న పారిశుద్ధ్యం

**- పండుగల నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య నివారణకు చర్యలు తీసుకోవాలి**

**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్...**





మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 21 (నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అన్నారు ఈరోజు పట్టణంలో వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య సమస్యలను పరిశీలిస్తే చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నాయన్నారు వరుస పండుగ నేపథ్యంలో మానుకోట మున్సిపాలిటీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు చెత్త ఆటోల సంఖ్యను పెంచి వార్డుల్లో పారిశుద్ధ్య సమస్య నివారించాలని తెలిపారు బతుకమ్మ పండుగ నేపథ్యంలో వీధిలైట్లు మరియు పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి ప్రజలకు మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ ఎండి మహమూద్ పాల్గొన్నారు.

# 55వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

నవాబుపేట సెప్టెంబర్ 21(నిజం చెపుతాం) ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.




# పండగ పూట విద్యార్థులకు క్లాసులు చెబితే టీచర్లకు పై అధికారులు క్లాసులు చెప్పండి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్

**- ప్రభుత్వం దసరాకు సెలవులు ఇంతకు ఇచ్చారా ఇవ్వలేదా నలంద స్కూల్ పై చర్యలు తీసుకోండి హ్యూమన్ రైట్స్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్**






తొర్రూరు సెప్టెంబర్ 21(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ మున్సిపల్ కేంద్రంలో బీరప్ప నగర్ లో ఉన్న నలంద స్కూల్లో ఈరోజు బతుకమ్మ అమావాస్య రోజు ఉదయం నుంచి సైన్స్ క్లాసులు జరుగుతుండగా అధిక ఒత్తిడికి గురవుతున్న కొంతమంది విద్యార్థులు వారి హక్కులకు భంగం కలుగుతున్న తరుణంలో వారి కోసం స్పందించిన డివిజన్ కమిటీ వెంటనే సంఘటన స్థలానికి చేరి సంబంధిత ప్రిన్సిపాల్ ఎంఈఓ బుచ్చయ్య సార్ తో విషయాన్ని చెప్పి విద్యార్థులను ఇంటికి పంపించడం జరిగింది. కానీ వాస్తవానికి విద్యార్థులపై అధిక భారాన్ని మోపుతున్నారని యాజమాన్య పై మండిపడ్డారు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్, విద్యార్థులకు బంధువులతో గడిపే సమయం లేదా టీచర్లకు పై అధికారులకు అసలు ఏం చెబుతున్నారు ఈ పరిస్థితి మీకు మీ పిల్లలకు ఎదురైతే మీరు ఏమి చేస్తారు అని సమాధానం మీరు చెప్పాలని అన్నారు. అధిక మార్కులు ర్యాంకులు కొట్టాలని అతి ఉత్సాహం చూపిస్తున్న యాజమాన్యాలు కనీసం పండగానే చూడకుండా నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు మళ్ళీ జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు , అధిక క్లాసులు అధిక ఒత్తిడి ఎక్కువగా అయినప్పుడు కుటుంబ సభ్యులు తల్లిదండ్రుల మీద పిల్లలు విరుచుకుపడుతున్నారని మంగళ పెల్లి హుస్సేన్ అన్నారు, సైకాలజీ ప్రకారం కొంత స్వేచ్ఛ అవసరమని పిల్లలకు వినోదం, విజ్ఞానం, ఆట, పాట, పండుగ, అవసరమని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల్లో రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, జాయింట్ సెక్రటరీ గంట్ల సతీష్, కమిటీ మెంబర్ నాలము శ్రీనివాస్,మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గారవీర స్వామి, విద్యార్థులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు,

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం


**- టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్, 21 (నిజ%శీ% న్యూస్)ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజల ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలి తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళుతున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం.

# నాంచారి మదూర్ గ్రామ యువకుడు మట్టిలో మాణిక్యం

**- నిరుపేద కుటుంబంలో నుండి ఎంబిబిఎస్ సీట్ సాధించినాడు సనికినేని శివాజీ**



తొర్రూరు సెప్టెంబర్ 21(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మదూర్ గ్రామం, ఎస్సీ కాలనీ నిరుపేద కుటుంబం నుండి చెందిన సనికినేని శ్రీనివాస్ స్వరూప దంపతుల కుమారుడు సనికినేని శివాజీ ఎంబిబిఎస్ సీటు సాధించి నాంచారి మదూర్ ప్రజలకు గర్వకారణంగా నిలిచాడు.ఆల్ ఇండియా నీట్ పరీక్షలో 190891 ర్యాంకు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 3962 ర్యాంకు సాధించిన ఎస్సీ కేటగిరి ర్యాంక్ 192సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు లభించింది. నాంచారి మదూర్ నుంచి కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని సాధించడం ఎస్సీ కాలనీ విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. నాంచారి మదూర్ ప్రజలంతా,బంధుమిత్రులు శివాజీ ను అభినందిస్తూ,విద్య ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



జడ్చర్ల సెప్టెంబర్ 21, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణం లోని మండల విద్యా వనరుల కేంద్రం లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతు తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన సేవలను కొనియాడారు. 1952 నుంచి, 1971వరకు శాసనసభ్యులుగా కూడా సేవలందించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 1969 లో మంత్రి పదవిని కూడా త్యాగం చేశారని తెలిపారు, ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచారు. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుంది. తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆల్ ఇండియా దళితు ముస్లిం, పస్పంద, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్, జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఫకీర్ జాంగిర్ పా,ష, బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, సామాజికవేత గోనెల రాధాకృష్ణ, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు పోలేపల్లి రాఘవేందర్, గోబ్రా నాయక్, సురభి జానీ, జములయ్య రజక, తదితరులు పాల్గొన్నారు,

# ఏటూరునాగారంలో రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఏటూరు నాగారం సెప్టెంబర్ 21(నిజం న్యూస్)ఏటూరునాగారం మండల కేంద్రంలో రజక కులస్తులు అందరు ఏకమై ఆదివారం స్థానిక ఎంపీపిఎస్ పాఠశాలలో సమావేశమై రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పర్వతాల ఎల్లయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా ముక్కెర లాలయ్య, ఉపాధ్యక్షులుగా కుదురుపాక రాజేశ్, పర్వతాల రమేష్, మడిగల నరేష్,చింతలపల్లి సుమన్, కోశాధారికారిగా పర్వతాల కుమార స్వామి, సహాయ కార్యదర్శి గా రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా పి. రవి, పి. విష్ణు, కే సతీష్, పి రాంబాబు లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులు గా కుదురుపాక ప్రవీణ్, పర్వతాల బిక్షపతి,ముక్కెర నరేష్,ముక్కెర రఘుపతి, పర్వతాల రాంబాబు, పర్వతాల ఎల్లయ్య, పర్వతాల శ్రీను, పర్వతాల సురేష్, పర్వతాల లాలయ్య,పర్వతాల రమేష్ (పెద్దోడు)వడ్డేపల్లి హరీష్,గౌరవ సలహాదారులుగా చింతలపల్లి వెంకటేశ్వర్లు,పర్వతాల సమ్మయ్య, పర్వతాల పోషాలు, పర్వతాల లాలయ్య, పర్వతాల నర్సింహులు, పర్వతాల అశోక్, పర్వతాల సమ్మయ్య, ముక్కెర లాలయ్య, ముక్కెర నాగభూషనం,పైడాకుల రవి లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ తనని అధ్యక్షులుగా పదవీ భాద్యతలు ఇచ్చినందుకు రజక కుటుంబ సభ్యులందరికి ధన్యవాదములు తెలిపి సంఘం అభివృద్ధికి పాటు పడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు ధనమ్మ,సారమ్మ, నాగమణి, పుష్ప, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకున్న ఎంగిలిపూల బతుకమ్మసంబరాలు



తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం )2 తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో భగత్ నగర్ కాలనీవాసులు ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక. ఈ ప్రకృతిలో లభించే తీరక్క పువ్వులను ముఖ్యంగా తంగేడు పువ్వులను సేకరించి వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి అందులో పసుపుతో చేసిన గౌరమ్మ(పార్వతి దేవి)ని అమర్చి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ. ముఖ్యంగా ఆడబిడ్డలకు ఇది ఎంతో ఇష్టమైన పండుగ. ఈ ప్రపంచంలో పువ్వులను పూజించే సంస్కృతి సాంప్రదాయం మన రాష్ట్రంలోనే ఉంది. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం ఈ బతుకమ్మ పండుగ. ఈ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులు ఆడపడుచులు ఆటపాటలతో సంబురంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తొర్రూరులో పెద్ద చెరువు ఆవరణలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ బతుకమ్మ కోల్ బిడ్డలందరు కోల్ అంటూ ఆడపడుచులు ఆటపాటలతోకొలిచి బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. ఈ కార్యక్రమంలో సోమ శ్రావణి, గాడిపెల్లి శ్రీవాణి, భూలక్ష్మి,నిమ్మల సంధ్య, అంజలి.భవాని.లక్ష్మి, నాగమణి, సుజాత, ధనలక్ష్మి, రాణి, లత, చంద్రకళ, చందన, సుభద్ర మరియు కాళివాసులు పాల్గొన్నారు.

# రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి



బయ్యారం:సెప్టెంబర్. 21(నిజం చెపుతాం)ఈ నెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ విలీన సభ పోస్టర్లను బయ్యారం మండలం పాత కంభాలపల్లి లో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య మాట్లాడుతు దేశంలో ప్రజలను విభజించి పాలించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ ఫాసిజం పేరుతో ప్రజల మధ్యన మతకల్లోలం సృష్టిస్తూ మైనాటి వర్గాల హక్కులకి భంగం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.దేశంలో జరుగుతున్న అన్యాలను,అక్రమాలను ప్రశ్నించే వాళ్ళపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలకు, ప్రజలకు రక్షణ గా ఉన్న విప్లవ కారులను ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందని అన్నారు. ఈదేశంలో ప్రశ్నించే గొంతుకులను తొక్కి పడుతూ మాట్లాడే హక్కు లేకుండా ప్రభుత్వం చేయాలని చూస్తోందన్నారు.అందుకనే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ పార్టీలు విలీనం అవుతున్నాయని,ఇకనుండి రెండు విప్లవ సంస్థలు సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రజల కోసం పని చేయాలనే నిర్ణయానికి వచ్చాయని అన్నారు. ఈనెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,విద్యార్థి,మేదావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు మండల,జిల్లా నాయకులు సూర్ణపాక బుచ్చిరాములు.గలిగి భిక్షం.గలిగి రాంబాబు,మోకాళ్ళ కృష్ణయ్య. గలిగి కృష్ణ.చీమల సీతారాములు. వాసం పాపయ్య.చింత రాంబాబు తది తరులు పాల్గొన్నారు.



# అధికారులు ఉండరు - సిబ్బంది కనిపించరు



కాకినాడ, సెప్టెంబర్ 21 (నిజం ప్రతినిధి): స్థానిక కరప మండలం, జ్ భావారం గ్రామంలో డోర్ నెంబర్ 1-95 గుణ్ణం రాజశేఖర్ ఇంటి వద్ద కొంత మంది వ్యక్తులు గంజాయి ని అక్రమంగా కలిగి ఉన్నారని రాబడిన సమాచారం మేరకు కరప మండల తహసిల్దార్ టి దుర్గ ప్రసాద్, వీఆర్వో లు కరప ఎస్సై వారి సిబ్బంది కలిసి పై ప్రదేశం వద్దకు వెల్లుసరికి అక్కడ పై నలుగురు వ్యక్తులు పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా కరప ఎస్సై వారి సిబ్బంది తో వారిని పట్టుకుని విచారించగా, ఎ 1 గుణ్ణం రాజశేఖర్, ఎ 2 వెన్నపు లక్ష్మీ గణపతి ఏ గణేష్ కు డబ్బులు ఇచ్చి 1 కేజీ గంజాయి కావాలని అడిగినట్లు, ఎ 2-గణేష్ తన వద్ద లేదని అతని స్నేహితుడు %ూ%3- వాసంశెట్టి బన్నివద్ద తీసుకుని ఇస్తాను అని చెప్పినట్లు, ఆ తరువాత ఎ 2-గణేష్ కి అతని స్నేహితుడు ఎ 4- సత్య కి చెరొక్వా కేజీ చొప్పున 1 కేజీ, రాజశేఖర్ కి 1 కేజీ కలిపి 2 కేజీ గంజాయి కావాలని , ఎ 3- వాసంశెట్టి బన్నికి అడగగా, బన్ని ప్రస్తుతం తన వద్ద గంజాయి లేదని చెప్పి ఎ 5- చెల్లురి మణికంఠ ఏ లడ్డు దగ్గర నుండి తీసుకుని వచ్చి ఇస్తాను అని చెప్పినట్లు బన్ని రామచంద్రపురం వెళ్లి 3 కేజీ ల గంజాయిని తీసుకుని శనివారం 20-09-2025 వ తేదీన ఉదయం కరప మండలం జ్ బావారం గ్రామంలో ఎ 1 ఇంటి దగ్గర పంచుకుంటుండగా పోలీసు వారు పట్టుకున్నారు వారి వద్ద నుండి మొత్తం 3.174 కేజీ గంజాయిని (3 ప్యాకెట్లు) కరప ఎస్సై సీజు చేసి కేసు నమోదు చేసినారు. ఎ 1 గుణ్ణం రాజశేఖర్ 99 న్యూస్ తెలుగు దినపత్రికలో రిపోర్టర్ అని చెప్పి ప్రజలను మోసం చేస్తూ గణేష్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి దాన్ని చిన్న చిన్న ప్యాకెట్లను చేసి అమ్ముతుంటారు. ఎ-3 ముద్దాయి అయిన వాసంశెట్టి బన్నీ మీద రామచంద్రపురంలో గంజాయి కేసు ఉన్నది. పై కేసును కాకినాడ రూరల్ సి ఐ డి ఎస్సై చైతన్య కృష దర్యాప్తు చేయుచున్నారు. ఎ - 5 ముద్దాయి లడ్డు పరారిలో ఉన్నాడు. ఎ 1 %-% ఎ 4 ముద్దయిలకు హానర్బుల్ కోర్ట్ వారు దివి. 03-10-2025 వ తేది వరకు రిమాండ్ విధించినారు.

# నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**- సోనియా గాంధీ నగర్ లో సీసీ కెమెరాల ప్రారంభం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజం చెబుతాం)నేర నియంత్రణలో సీసీకెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కీలకమైన కేసుల చేధనలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందన్నారు. సీసీ కెమెరాలు అన్ని కాలనీలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయిలు మరియు సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారి, మంజుల జనరల్ సెక్రెటరీ, వేముల కృష్ణ జాయింట్ సెక్రెటరీ, కార్యవర్గం వెంకటేష్, సత్యేందర్, మంగ, అప్పారావు, రమణ, సుబ్బారావు, అంజమ్మ, శ్యాంలు, బసవయ్య, ఉప్పలయ్య మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో నవరాత్రి బతుకమ్మ దసరా ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమవుతున్నవి. శిల్పారామం మహిళా సిబ్బంది రొండు రంగుల పూవులతో బతుకమ్మలను పేర్చి ఆడుకున్నారు. సాయంత్రం యంపీ థియేటర్ లో నల్గొండ నుండి విచ్చేసిన నాట్య గురువు కళ్యాణిశేఖర్ సర్వసుద్ది శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి.పుష్పాంజలి, శ్రీ విఘ్న రాజాం భజే, శ్రీమాన్ నారాయణ ,విగ్నేశ్వర ప్రార్ధన,సౌభాగ్య లక్ష్మి రావమ్మా, అయిగిరినందిని, దేవి స్తుతి, జయ జనార్ధన నారాయణతే, శివతాండవం, దేవి స్తుతి,పలుకే బంగారమాయెనా, ఒకపరి కొకపరి, తిల్లాన అంశాలను ఉజ్వల ప్రజ్ఞ, నిలిషా, మహిమాన్విత, సహస్ర, వర్షిక, మనస్వి, మనస్వి, ప్రజ్ఞ, సహస్ర వర్షిణి, హంవీక, అద్విత, లక్ష్మి ప్రసన్న, ఆరాధ్య, సాహిత్య, అనుజ్ఞ,అరిణి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# వనపర్తిలో సెపక్తక్రా క్రీడలు నిర్వహించడం గర్వకారణం

**- క్రీడారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత**
**- విద్యాపర్తి వనపర్తిని క్రీడాపర్తి గా తీర్చిదిద్దుతాం**
**- సెపక్తక్రా క్రీడల ప్రారంభోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**
**- తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి.**
**- వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**









ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)ఇతర రాష్ట్రాలలో ఉన్న సెపక్తక్రా క్రీడా పోటీలు వనపర్తిలో నిర్వహించుకోవడం గర్వకారణం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ ఇంటర్ డిస్టిక్ సెపక్తక్రా క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెపక్తక్రా క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారులకు ఏ విధమైన సహాయక సహకారాలు కావాలన్నా హైదరాబాద్ లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి అడుగుతే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని అదేవిధంగా పెద్దమందడి. ఖిల్లాఘనపురం మండలాలకు మినీ స్టేడియం శాంక్షన్ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి కి ధన్యవాదములు చెప్పారు. జిల్లా కేంద్రం సమీపంలో 9 ఎకరాలలో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయిస్తున్నట్లు వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. అనంతరం రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు క్రీడారంగానికి 800 కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సెపక్తక్రా క్రీడలకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని ఎందుకోసం అట్టి క్రీడాకారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నివేదికలు పంపిస్తే మలేషియా నుంచి సెపక్తక్రా బంతులను (బాల్స్) చెప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని క్రీడాకారులు అత్యుత్తమంగా క్రీడారంగంలో రాణిస్తూ మెడల్స్ తీసుకోవడమే కాకుండా లక్ష్యంగా పెట్టుకొని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ఇతర రాష్ట్రాలలో ఉదయం సాయంత్రం వేళల్లో యువకులు క్రీడలకు సమయం కేటాయిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభక కనపరుస్తున్నారని శివసేనారెడ్డి యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. క్రీడా రంగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని క్రీడా రంగాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన క్రీడాకారులకు సూచించారు.చిత్రంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి. వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి. సెపక్తక్రా అసోసియేషన్ ఉమ్మడి జిల్లా జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్. వనపర్తి జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. సెపక్తక్రా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్. సింగోటం భాస్కర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి. తదితరులు ఉన్నారు...

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు







చందుర్తి సెప్టెంబర్ 21(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తువులలో రకరకాల పువ్వులను తీసుకువచ్చి ఉపాధ్యాయుల సహాయంతో బతుకమ్మలను తయారు చేశారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు బతకమ్మను ఎందుకు జరుపుకుంటారు దాని యొక్క విశిష్టతను ఇంగ్లీషులో ఉపన్యసించారు. పిల్లలు బతుకమ్మ యొక్క విశిష్టతను ఉపన్యసించడం పలువురు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ... బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమైన స్త్రీల పండుగ ఇది గౌరీదేవిని పూజించటం ద్వారా ప్రకృతి, భూమి, నీరు మానవుల మధ్య సంబంధాన్ని చాటుతుంది అని, మరియు తొమ్మిది రోజులపాటు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ చివరగా నిమజ్జనం చేస్తారు. ఇది తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది అని పిల్లలు ఉపన్యసించారు.. పిల్లలు బతుకమ్మ పాటలు మరియు అమ్మవారి యొక్క పాటల నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లల తల్లులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా గౌరమ్మ పాటలతో బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ప్రజల కంటిచూపు సంరక్షణే లక్ష్యం




కాకినాడ, సెప్టెంబర్ 21 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా, తురంగి గ్రామంలోని ప్రజల సౌలభ్యం కోసం శ్రీసూర్య ఐ కేర్ మరియు ఏఎల్ఐ ఫౌండేషన్ సంయుక్తంగా ఒక ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వల్లూరి రాజా మాట్లాడుతూ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మార్గదర్శకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.కంటిచూపు ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ప్రజలు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరంలో అందించే ఉచిత పరీక్షలు, సలహాలు, మరియు చికిత్సలను ఉపయోగించుకొని తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శ్రీసూర్య ఐ కేర్ మరియు ఏఎల్ఐ ఫౌండేషన్ సీఈఓ రాంప్రకాష్ వారికి వల్లూరి రాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన జనసేన సీనియర్ నాయకులు జల్ది శివాజీ నాయుడు, పితాని తేజ మరియు గరగా రాము మరియు కూటమి నాయకులకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం మంత్రి వివేక్ వెంకటస్వామి




గండిపేట్, సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. షేక్పేట్ డివిజన్ సూర్య నగర్ కాలనీలో సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, షేక్పేట్ డివిజన్ అధ్యక్షుడు డి. సత్యనారాయణ, నిజాముద్దీన్, కాజా అన్వర్, జునాది, సయ్యద్ మాజీద్ ఉద్దీన్, సాజిర్, నవాజ్ ఖాన్ మోహిన్, అఫ్రోజ్, మక్బూల్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో కొంత మంది అంతా తమకే తెలుసనుకుంటున్నారు



**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్,సెప్టెంబర్21,(నిజం చెపుతాం) తుమ్మడి ఎట్టి బ్యారేజ్ ప్రాణాహిత చేవెల్ల. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణాహిత చే వల్ల సుజల స్రవంతి ప్రాజెక్ట్ కూడా పునఃప్రారంభించబోతున్నామని దానికి ఒక ఇన్ ప్రిన్సిపల్ డెసిషన్ తీసుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది ఆ సీనియర్ అధికారులు, నిపుణులని విషయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఏ విధంగా ముందుకు పోవాలనేది వేఫ్ అవార్డ్ అనేది ఇంకా డిసైడ్ చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ లో కొంత మంది అంతా తమకే తెలుసుకునే వాళ్ళు మాట్లాడరు. ఇప్పటి వరకు ఈ అంచనాలు వేయలే. ఓన్లీ ఇన్ ప్రిన్సిపల్ డెసిషన్ తీసుకున్నాము. ఒకే తుమ్మడి దగ్గర బ్యారేజ్ కట్టాలని ప్రాణిత చేవెళ్ల ప్రాజెక్ట్ రెస్టారెంట్ ఇన్ ప్రిన్సిపల్ డెసిషన్ తీసుకోవడం జరిగింది. తప్పుడు ప్రచారం చేసే వాళ్ళకి దీటుగా నేను చెప్పే విషయాలు, తెలంగాణ ప్రజలకి తప్పుడు విధంగా మాట్లాడే వాళ్ళకు కూడా ఇది చేరే విధంగా చేయాలని చెప్పి రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. హుజూర్ నగర్ కాన్స్టెన్సీ విషయానికి వస్తే దేశంలో ఎక్కడున్నా ఎంత బిజీగా ఉన్నా రోజుకి ఒక అర్ధగంటన్నా హుజూర్ నగర్ కోదాడి ప్రాంతంలో డెవలప్మెంట్లు వస్తున్నాయి. క్వాలిటీ అయితున్నాయా. నాణ్యత పాటిస్తారా స్పీడ్ గా అయితున్నయా అని ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుంది తెలిపారు. హుజూర్ నగర్ ను తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ గా నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నం జరుగుతుందని ఆ కృషిలో భాగంగా ఈ రోజు జవహర్ జాన్ పాడుఫికేషన్ స్కీమ్ పరిశీలించిన వాళ్ళు అధికారులు గాని కాంట్రాక్టర్ గాని 31 డిసెంబర్ కి పూర్తి స్థాయిలో పదివేల ఎకరాలకి నీళ్లందిస్తానని చెప్పి.మాట ఇవ్వడం జరిగిందన్నారు. నేను ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ దాన్ని రీమేక్ చేసి మహాత్మా గాంధీ. ఎమ్బీసీ లిఫ్ట్ స్కీమ్ గా నామకరణం చేస్తున్నామన్నారు అది 53,000 ఎకరాలకి తేలింది. భూములకి కాలువ చివరి భూములకి నీళ్లందించే ఒక ప్రాజెక్ట్ అది. చింతలపాలెం, మేళ్ల చెరువు, హుజూర్ నగర్ , మఠంపల్లి మండలాల్లోని చాలా గ్రామాలకి అంటే 3053 ఎకరానికి నీళ్లను అందించే ఒక ప్రాజెక్టు. అది నేను ఇప్పుడు పరిశీలన చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# ముప్పేట దాడిలో మీడియా సమరం

ప్రపంచ వ్యాపితంగా 50 దేశాలలో 200 మీడియా సంస్థలు సెప్టెంబర్ మొదటి తేదీన అంతకు ముందెన్నడూ లేని రీతిలో నిరసన తెలిపాయి. మొదటి పేజీని నిరసనాత్మకంగా ప్రచురించి గాజాలో వరుసగా జర్నలిస్టులపై హత్యాకాండనూ, అణచివేతను దృష్టికి తెచ్చాయి. ఇజ్రాయిల్ అమెరికా కూటమి కుట్రలకు బలైన గాజాలోనే కాదు. ప్రపంచమంతటా కూడా మీడియా ఇదే విధమైన దాడులకు దౌర్జన్యాలకూ గురవుతున్నది. మీడియా స్వరూపం అనేక కొత్త రూపాల్లోకి మారిన నేపథ్యంలో అవన్నీ కూడా ఈ దాడికి నలిగిపోతుండడం ఇప్పటి ప్రత్యేక సవాలు. నిజానికి ఇది ప్రజాస్వామ్య సూత్రాలకే సవాలు. అమెరికా నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరకూ ప్రతి చోటా ఇదే పరిస్థితి. భారత దేశంలో సంఘ పరివార్‌తో పాటు మోడీ ప్రభుత్వం ప్రత్యక్షంగానూ భావజాల పరంగానూ విమర్శకులపై దాడికి దిగుతుంటాయి. తెలుగు రాష్ట్రాలలో పాలకులు ప్రధాన పాలక పార్టీలూ విమర్శించే మీడియాను ఆడిపోసుకోని రోజుండటం లేదు. ఇదిగాక సినీ సాంస్కృతిక రంగాలకు సంబంధించి కూడా కార్పొరేట్ పడగనీడన ప్రగతి నిరోధక శక్తులు మీడియాను వేటాడుతున్నాయి. ఈ దాడిని మూడు రకాలుగా చూడొచ్చు. మొదటిది–అధికారంతో, రాజకీయ ప్రాబల్యంతో, రెండు–అభివృద్ధి నిరోధక ఫాసిస్టు తరహా భావజాలంతో, మూడు–కార్పొరేట్ యాజమాన్య పద్ధతులతో ప్రలోభాలతో. అధికారం వున్నవారు అరెస్టులు, కేసులు, ఆంక్షలు, అణచివేతలతో అడ్డుకుంటారు. అభివృద్ధి నిరోధక కార్పొరేట్ భావజాలానికి వ్యతిరేకంగా వెళ్లకుండా, బలమైన ప్రత్యామ్నాయ శక్తులకు చోటు కల్పించకుండా దిగ్బంధం చేస్తారు.ఈ సమయంలోనే చూడండి–అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేరుగా మీడియాపై విరుచుకుపడటమే గాక డెమోక్రాట్లను బలపర్చిన న్యూయార్క్ టైమ్స్‌పై పరువు నష్టం కేసు వేశారు (కాకపోతే కోర్టు కొట్టివేసింది). మీడియా గోష్టులలో నేరుగా విలేకరులపై వ్యంగ్య వ్యాఖ్యలు, బెదిరింపులు చేస్తున్నారు. అమెరికా సైనిక కేంద్రమైన పెంటగాన్ నుంచి వార్తలు, సమాచారం సేకరించేవారు తాము నిబంధనలు పాటిస్తామని ముందే హామీ పత్రం రాసివ్వాలనీ, ఆ సమాచారాన్ని ఎలా వాడుకోవాలో కూడా ఆంక్షలు అనుసరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రపంచాధిపత్యం కోసం అమెరికా అందులోనూ ట్రంప్ ఉన్మాదాహంకార పాలనలో కుట్రలూ కుత్సితాలతో చెలరేగిపోతుంటే ఆ విషయాలు ప్రపంచానికి తెలియకుండా బహిరంగ విధానమే తీసుకున్నారన్నమాట. మరో పెద్ద విపరీతం ఏమంటే ట్రంప్ రక్షణ శాఖకు యుద్ధ శాఖ అని పేరు మారుస్తున్నారు. 1949 వరకూ ఆ పేరే వుంటే తర్వాత మార్చారు. కాని నేరుగా యుద్ధ శాఖ అనడమంటే ఎవరో ఒకరిమీద యుద్ధం చేయడం, యుద్ధాలను రెచ్చగొట్టడమే విధానమని ప్రకటించుకోవడమే కదా. వీటన్నిటికీ కేంద్రం పెంటగాన్ గనకే ఈ ఇనుపతెర. ప్రపంచంలో మొదటి ప్రజాస్వామ్య దేశమని తమకు తామే కితాబిచ్చుకుని పత్రికా స్వాతంత్ర్యం కోసం తొలి రాజ్యాంగ సవరణ తెచ్చామనే చోటనే ఇంత ప్రత్యక్ష దాడిని ఎలా చూడటం? అమెరికా మీడియా మొత్తంగా మితవాదం గుప్పిట్లోకి పోయిందని గార్డియన్ ఇటీవల పతాక శీర్షిక ప్రచురించింది. సిబిఎస్ దానికి అనుబంధమైన పారమౌంట్ సంస్థలు నేరుగా ట్రంప్‌కు వంత పాడుతుంటే రూపర్ట్ మర్డోక్ ఫ్యాక్స్ న్యూస్ కూడా అటూ ఇటూ తిరిగి ఆ వైపే మొగ్గుతున్నాయి. ఏమంటే ట్రంప్ వచ్చాక వారి షేర్ల ధరలు 40 శాతం పెరిగాయట. న్యూయార్క్ టైమ్స్ మొన్నటి ఎన్నికల్లో కూడా నేరుగా కమలా హారిస్‌ను బలపర్చింది గానీ విధానాల పరంగా ఆ పరిధికి భిన్నమేమీ కాదు. మొత్తంపైన వేల మంది పాత్రికేయుల తొలగింపు, ఆంక్షలు భారాల పెంపు, హామీల రద్దు వంటి వాటితో కూడా కార్పొరేట్ సంస్థలు లొంగదీసుకుంటున్నాయని రిపోర్టర్స్ శాన్స్ బార్డర్స్ (సరిహద్దులు లేని విలేకరులు) అనే సంస్థ సవివరంగా ప్రకటించింది. భారతీయులతో సహా ట్రంప్ తాకిడికి గురవుతున్న తీరు చూస్తున్నాం గానీ ఈ కొత్త ఆంక్షల్లో సోషల్ మీడియా ఖాతాల వివరాలు కూడా ఇవ్వాలని ఆదేశించడం గమనించదగింది. గాజాలో జర్నలిస్టులు నేరుగా పోస్టులు పెట్టి ప్రాణాలు కోల్పోతుంటే పట్టలేదు గానీ అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులు బుద్ధి జీవులు పాలస్తీనాకు సంఘీభావం చెప్పడాన్ని నిషేధించడం చూస్తున్నాం.ఇక స్వదేశానికి వస్తే మోడీ సర్కారు మీడియాపై ఉక్కు పిడికిలి అంతకంతకూ బిగిస్తున్న పరిస్థితి. మీడియా స్వేచ్ఛకు సంబంధించిన సూచికలో మన దేశం 180 దేశాలలో 151 స్థానంలో వుంది. ఈ విషయమై ఆర్.జె.డి సభ్యుడు మనోజ్ కుమార్ పార్లమెంట్‌లో ప్రశ్న వేస్తే సమాచార పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఎల్.మురుగన్ సమాధానమే దాటేశారు. దేశంలో 1,54,000 ప్రచురణలు నడుస్తున్నాయనీ, 700 ప్రైవేటు టీవీ ఛానళ్లు వున్నాయనీ, అసంఖ్యాకమైన యూట్యూబ్ ఛానళ్లున్నాయని ఏవేవో లెక్కలతో సరిపెట్టారు

# గౌరవ్ ఓబి కంపెనీలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, సెప్టెంబర్ 21 : నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం:సింగ రేణి నుండి మల్లెపల్లి ఓసి లో నూ తనంగా ఓబీ పనులను దక్కించుకున్న గౌరవ్ కంపెనీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,రే ణుక అక్షర మహిళా మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం రేణుక అక్షర మహిళా మండలికార్యాలయంలో సీనియర్ నాయకురాలు ఎండీ షబానా అధ్యక్షతన సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు పూనం సరోజ మాట్లాడారు. స్థానికుల నుంచి భూములు తీసుకుని ఏర్పాటు చేసిన సిగరేణి ఓబి కంపెనీలలో పక్క రాష్ట్రాల నుంచి వందలాది మందిని తీసుకువచ్చి పనులు చేయిస్తూ స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.గౌరవ్ యాజమాన్యం స్థానిక యువతకు,భూములు కోల్పోయి న నిర్వాసిత యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కంపెనీ వద్ద కు ఉపాధి కోసం వెళ్లిన యువకులను ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ మీద సంతకం చేసి తీసుకువస్తేనే ఉద్యోగం ఇస్తానని కంపెనీ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారనీ, ఆయన తన తీరుమార్చుకోవాలన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు కోల్పోయిన వారికీ ఉపాధి లేకుండా చేసిన స్థానిక సింగరేణి అధికారులు ఓబీ కాంట్రాక్ట్ సంస్థకే వత్తాసు పలుకుతూ స్థానిక యువతకు అన్యాయం చేస్తోన్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన కూలీలను వెంటనే పంపించి స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓబీ కంపెనీలలో సింగరేణి భూనిర్వాసిత, ప్రభావిత కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు, స్థానికులకు సింగరేణి కార్మిక కుటుంబాలకు చెందిన యువకులకు 80 శాతానికి తగ్గకుండా ఉపాధి కల్పించాలన్న గౌరవ సింగరేణి ఎండి బలరాం ఆదేశాలకు స్థానిక సింగరేణి అధికారులు బేఖాతర్ చేస్తూతూట్లు పొడుస్తున్నారని, విమర్శించారు. స్థానికులు ఉపాధి కోసం వెళితే నిర్మొహమాటంగా ఉపాధి లేదని గౌరవ్ ఓబి కంపెనీ అధికారులు తిరస్కరిస్తున్నారని, ఓసి ఓబి వెలుగుతీతపనులు టెండర్ పొందిన గౌరవ్ కంపెనీలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కంపెనీసి అండ్ ఎండి ఎన్. బ లరాం నాయక్ ను కలసి ఫిర్యా దు చేస్తా మని ఆమె తెలిపారు.యువతకు ఉపాధి కనిపించకుండా అన్యాయం చేస్తే సహించేది లేదని



హెచ్చరించారు. ఈ విషయం పై ఆదివాసి సంఘాలను సమీకరించి సింగరేణి జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం ఐటిడిఏ పి ఓ ను కలిసి ఫిర్యాదు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు అధ్యక్షులు పూణెం సరోజ, సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరిశ్యామల, రెడ్డీబోయిన రేణుక, దేరంగుల సుజత,కన్నాపురం వసంత, డాకూరి. సౌజన్య, కన్నాపురం శైలజ,పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 21: (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ తొలి దశ ఉద్యమము చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిలో చేరి ఆ మంత్రి పదవినే తెలంగాణ కోసం త్యాగం చేసిన మన కొండా లక్ష్మణ్ బాపూజీ చివరి దశలో తెలంగాణ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు నేటి యువత ఆయన ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి నరసింహారావు, సిరిపురం కోటేశ్వరరావు, ఎర్రం రత్నాకర్, తాటి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు, కొరివి బసవయ్య, వెన్నం సత్యనారాయణ, పోలూరి కృష్ణయ్య ,కూచనా మల్లేష్, గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఆమంచి ప్రసాద్, దాసరి అనిల్




కుమార్, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడిలని తొలగించాలి

**- ఆదివాసి ఇసుకురాంపులపై లంబాడి సామాజిక వర్గం పి ఓ పెత్తనం ఏంటి ?**
**- ఎం పి అండదండలతో రెచ్చిపోతున్న టి జి ఎం డి సి పీఓ శంకర్ నాయక్**
**- టి జి ఎం డి సి పీఓ ను ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ చేయాలి..?**
**- తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి డిమాండ్..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:మణుగూరు,సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భద్రాద్రి జిల్లాలో ఆదివాసి ఇసుక ర్యాంపుల్లో టి జి ఎం డి సి పిఓ శంకర్ నాయక్ గుత్తేదారులకు కొమ్ముకాస్తూ అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ రైసింగ్ కాంట్రాక్టర్లు ఖనిజ సంపద దోచుకుపోతున్న చీమకుట్టినట్టు కూడా లేదని అలెం కోటి మండిపడ్డారు.రాయిగూడెం, కోడి ముత్తయ్య గుంపు ,అన్నారం పద్మ గూడెం, సాంబాయిగూడెం తదితర రాంపులలో రైసింగ్ కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ కేసులు కట్టించుకొని పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతూ వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారని అన్నారు...టీజీఎండిసి పిఓ ను మరియు లంబాడీలను ఎస్ టి జాబితా నుండి లంబాడీలను తొలగించే వరకు అమాయక ఆదివాసీలపై లంబాడిల ఆగడాలు నశించాలని ఈ విషయంలో నాయకులతో త్వరలో రౌండ్ సమావేశం ఏర్పాటు చేసి పిఓ శంకర్ నాయక్ ను ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేసే వరకు ఆదివాసీలందరిని ఏకం చేసి దశల వారీగా పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు... అదిలాబాద్ జోడెన్ ఘాట్ నుండి అశ్వరావుపేట వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలు ఉధృతం చేస్తాఉంటే లంబాడి సామాజిక వర్గానికి సంబంధించిన అధికారులు ఆదివాసీలపై పెత్తనం ఏంటని.. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో హక్కులు సాధించుకుంటే ప్రక్కరాష్ట్రం నుండి దొడ్డిదారిలో వచ్చి ఆదివాసులకు చెందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు,రాజకీయ పదవులు ఉద్యోగాలు అన్ని అనుభవిస్తూ ఆదివాసులను అనగదొక్కుతూ ఆర్థికంగా బలపడుతూ కోట్లకు పడగలెత్తి ఆదివాసిల సర్వసంపదను దోచుకొని వెళు తున్నారని ఘాటుగా విమర్శించారు.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఆర్టికల్ 339(భారత రాజ్యాంగం 1950) ప్రకారం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సింది పోయి ఇప్పటివరకు ఆర్టికల్ 339 గురించి ప్రస్తావనగాని పరిశీలనగానే లేదని అన్నారు..16 రాష్ట్రాల్లో 16 రకాల రిజర్వేషన్ అనుభవిస్తూ ఓసి, బీసీ ఎస్టీ ఎస్సీలుగా అన్ని



రకాలుగా అనుభవిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎస్టి రిజర్వేషన్లు అనుభవిస్తూ అమాయక ఆదివాసి చట్టాలకు తూట్లు పొడుస్తూ ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చి ఆదివాసి హక్కులను కాలరాస్తున్నారన్నారు.ఇట్టి సమస్య పై రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 28 వ తేదీన మణుగూరు వేదికగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పే విధంగా, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం ఉంటుందని తెలియజేశారు....

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**- చలో కొత్తగూడెం సెప్టెంబర్ 24 జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీని జయప్రదం చేయండి**
**- ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం:ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంగా సెప్టెంబర్ 24న జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం సందర్భంగా ది 21/09/2025 నాడు మణుగూరు మండల పరిధిలో వివిధ ఆదివాసి గ్రామాలలో ఆదివాసి ప్రజానీకానికి కరపత్రాలు అందించడం జరిగింది. దీనిలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఏరియాలలో ఆదివాసి మహిళలకు కరపత్రాలను అందిస్తూ, మండల అధ్యక్షులు సోలం హరి శంకర్ మాట్లాడుతూ , 1950 జనవరి 26 భారత రాజ్యాంగం ద్వారా లంబాడీలను ఎస్టీలుగా గుర్తించలేదు, కేవలం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 9 ( కోయ , గోండు, పరదాన్, నాయక్ పొడ్, కోలం, అంద్, కొండ రెడ్డి, చెంచు, మన్నె వార్) తెగలను మాత్రమే భారత రాజ్యాంగం గుర్తించింది, 1977 సంవత్సరంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో గెలవడానికి, ఎస్సీ ఎస్టీ పార్లమెంటు స్థానాలకు పునవ్యవస్థీకరణ తీసుకొచ్చి, ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత 149 జీవోని జారీ చేయించి అమాయకప్పు ఆదివాసుల గుంపులోకి తోడేళ్లు మందని వదిలిన మాదిరిగా లంబాడీలను ఎస్టీ జాబితాలోకి అక్రమంగా చేర్చారు. అంతేకానీ భారత రాష్ట్రపతి నోటిఫికేషన్ పార్లమెంట్ కమిషన్ లోక్ సభ,రాజ్యసభలో ఎటువంటి చర్చలు జరగకుండానే లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారు. 1961 సంవత్సరంలో ఆదివాసీల జనాభా శాతం 76.93%, లంబాడీల జనాభా శాతం 23.07%. 2024 సంవత్సరంలో ఆదివాసీలో జనాభా శాతం 30% లంబాడీల జనాభా శాతం 70.00% . 1961 నుంచి 2025 వరకు ఆదివాసుల జనాభా 4 లక్షల నుంచి 12 లక్షలు మాత్రమే పెరిగింది. కానీ లంబాడీల జనాభా 96000 నుంచి 40 లక్షలకు ఎలా పెరిగింది ఇది వలసలు కాదా..? ప్రభుత్వానికి తెలియదా..? రాజస్థాన్ మహారాష్ట్ర గుజరాత్ మొదలగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి విపరీతంగా వలసలు వచ్చి మా ఆదివాసి రిజర్వేషన్లు దోచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల విద్య అభివృద్ధి కొరకు సీబీఎస్ సిలబస్ ఏకలవ్య మోడల్ స్కూల్ లనూ ఏర్పాటు చేస్తే దానిలో70% శాతం అడ్మిషన్లను లంబాడీలు దోచుకుంటున్నారు కేవలం 25% సీట్లు మాత్రమే మా ఆదివాసీలకు అందుతుంది. ఇలా మా విద్య ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లంబాడీలు




దోచుకుంటూ , విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో లంబాడి వర్గం వారే ఉన్నత స్థాయిలో ఉంటున్నారు, నిజమైన మా ఆదివాసీలకు దక్కవలసిన రిజర్వేషన్ మొత్తం వారే దోచుకుంటున్నారు. కావున లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొత్తగూడెంలో క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం తీసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ఆదివాసి ప్రజానికం విద్యార్థులు యువకులు మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి వాగు బోయిన శ్రీను, మహిళ కార్యదర్శి చింతం చంద్రకళ, సోలం సుమలత, మణుగూరు డివిజన్ ఉపాధ్యక్షులు సోలం వెంకటరమణ, ఆదివాసీ నాయకులు పాయం నాగరాజు, గ్రామం మహిళలు పాల్గొనడం జరిగింది.



## మోహన్ లాలెట్టన్.. ఫాల్కే అవార్డు పట్టెన్

మలయాళీల లాలెట్టన్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. కేరళ ఫిల్మ్ ఇండస్ట్రీ సూపర్ స్టార్ మోహన్‌లాల్ తాజాగా ఆయనను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం అధికారిక ఎక్స్ ఖాతాలో 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎంపిక కమిటీ సిఫార్సు ప్రకారం భారత ప్రభు త్వం మోహన్‌లాల్‌కు 2023 దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటిస్తోంది' అని తెలిపింది. మోహన్‌లాల్ అసాధారణ సినిమా ప్రయాణం తరతరాలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొం ది. భారతీయ సినిమాకు మోహన్‌లాల్ అందించిన సేవలను గుర్తిస్తూ 2023 సంవత్సరానికి గానూ కేంద్ర సర్కార్ ఈ అవార్డును ప్రకటించింది. ఈ నెల 23న జరిగే 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో మోహన్‌లాల్‌కు ఈ అవార్డును అందజేస్తారు.మోహన్‌లాల్ మల్లయుద్ధం నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తి. రెండు సార్లు కుస్తీ పోటీల్లో ఛాంపియన్‌గా నిలిచిన మలయాళీల లాలెట్టన్ ఆయన. ఎట్టన్ అంటే మలయాళంలో 'అన్న' లేదా 'పెద్దన్న' అని అర్థం. అందుకే మోహన్ లాల్‌ను ఆయన అభిమాను లు ముద్దుగా 'లాల్ ఎట్టన్' అని పిలుచుకుంటారు. ఆయన అస లు పేరు మోహన్‌లాల్ విశ్వనాథన్ నాయర్. ఆయన ఆరో తరగతిలోనే నటనారంగంలోకి ప్రవేశించారు. ఒక నాటకంలో 90 ఏళ్ల వృద్ధుడిగా నటించి ప్రశంసలు పొందారు. 1978లో స్నేహితులు తీసిన 'తిరనోట్టమ్' చిత్రంలో ఆయన తొలిసారి నటించగా, అది విడుదలకు నోచుకోలేదు.



## ఇడ్లీకొట్టు.. ఊరికి గుండెకాయ

స్టార్ హీరో ధనుష్ నుంచి వస్తున్న ద్విభాషాచిత్రం 'ఇడ్లీకొట్టు'. డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్లపై ఆకాశ్ భాస్కరన్ నిర్మిస్తున్న సినిమా.. డైరెక్టర్‌గా ధనుష్‌కు నాలుగోది. నిత్యామీనన్ ఈ సినిమాలో రెండోసారి ధనుష్‌తో హీరోయిన్‌గా నటిస్తోంది. షాలిని పాండే ఇందులో మరో కథానాయిక. అరుణ్ విజయ్, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శనివారం ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ చూస్తే, పల్లేపట్నం.. రెండు చోట్లా కథ సాగుతున్నట్టు తెలుస్తోంది. ధనుష్ ఇందులో రెండు వెరియేషన్స్‌లో కనిపించారు. 'ఆ ఇడ్లీ కొట్టంటే మా ఊరోళ్లకు సెంటిమెంట్ సార్..', 'దమ్మిడీకి పనికిరాని వాళ్ల నాన్న ఇడ్లీకొట్టు కోసం వాడు చావడానికైనా సిద్ధమయ్యాడు..' 'ఇడ్లీ వేయడానికే నేను పుట్టానపిస్తుంది..' 'ఉట్టి కొట్టు అనుకోమాకా.. ఈ ఊరికి గుండెకాయ..' అంటూ సాగే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాను శ్రీవేదాక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో విడుదల చేయనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ్‌లో ఒకేసారి అక్టోబర్ 1న రిలీజ్ కానున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్‌బీ డీవోపీ: కిరణ్ కౌశిక్‌బీ యాక్షన్: పీటర్ హెయిన్‌బీ ఎడిటర్: జీకే ప్రసన్నబీ ఆర్ట్: జాకీ.



## వెంకీ మామకు జోడీగా..

శ్రీనిధిశెట్టి మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన బ్యూటీ. 'కేజీఎఫ్'లో భాగం కావటం ద్వారా తొలిచిత్రంతోనే దేశవ్యాప్త గుర్తింపు పొందే భాగ్యం దక్కింది. యష్ సరసన నటించటం.. ఆ సినిమా విజయంతో శ్రీనిధి సినీప్రస్థానం బలమైన పునాది వేసుకుంది. కేజీఎఫ్ తర్వాత అవకాశాలెన్ని వరుస కట్టాయి. అయినా, ఎంపిక చేసేటప్పుడే చాలా జాగ్రత్తలు పాటిస్తూ తనదైన ప్రత్యేక పంథా కొనసాగిస్తోందీ అమ్మడు. అందులో భాగంగానే కన్నడ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతున్న సమయంలోనే కోలీవుడ్‌లో అడుగుపెట్టిందీ భామ.కోబ్రా'లో విక్రమ్‌కు జోడీగా నటించి, తమిళ ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కా యి. ఇటు తెలుగులోనూ 'హిట్3'లో హీరో నానితో కలిసి బలమైన ఎంట్రీ ఇచ్చింది. టాలీవుడ్‌లో శ్రీనిధి చేసిన రెండోచిత్రం 'తెలుసు కదా'. ఇందులో సిద్దు జొన్నలగడ్డతో రొమాన్స్ చేయనుంది. నీరజ కోన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. ఇదిలా ఉండగా ఇప్పుడీ అందాల నిధి మరో బంపర్ ఆఫర్ అందుకున్నట్టు తెలుస్తోంది.


## యూత్‌ఫుల్.. ఎదవ

త్రినాధ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత బళ్లారి శంకర్ ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. సాహితీ అవాంఛ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇట్లు మీ ఎదవ'అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. వెయ్యేళ్లు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్‌లైన్. డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను శనివారం లాంచ్ చేశారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రానికి సంగీతం: ఆర్పీ పట్నాయక్‌బీ డీవోపీ: జగదీష్ చీకటి.



## బాలీవుడ్ ప్రేమకథలో హాలీవుడ్ హీరోయిన్!

భారతీయ నటీనటులు హాలీవుడ్ సినిమాల్లో నటిం చటం తరుచూ జరుగుతోంది. హాలీవుడ్ యాక్ట ర్స్ ఇండియన్ సినిమాల్లో భాగమవడం కూడా అప్పుడప్పుడు చూస్తుంటాం. తాజాగా మరో ఓ హాలీవుడ్ హీరో యిన్‌ను బాలీవుడ్ సినిమాలోకి తీసుకొస్తున్నారు. పెద్ద మొత్తంలో పారితోషికం చెల్లించి మరీ ఆ విదేశీ బ్యూటీని మన సినిమాలో భాగం చేస్తుండటం ఆసక్తికర చర్చకు దారి తీసింది. హాలీవుడ్ నటి సిడ్నీ స్వీని హాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తూ మంచిగుర్తింపు తెచ్చుకుంది.సోషల్‌మీడియాలోనూ పాపులర్ అయి, ఇటీవల బాగా వైరల్ కూడా అయింది. హాలీవుడ్‌లో ప్రస్తుతం ఒక సినిమాకు దాదాపు రూ.100 కోట్లపైగా రెమ్యూనరేషన్ తీసుకుంటున్న సిడ్నీ స్వీని ఇప్పుడిప్పుడే ఆ ఇండస్ట్రీలో స్టార్‌గా రాణిస్తోంది. దీంతో ఆమె పాపు లారిటీని క్యాష్ చేసుకోవాలని చూస్తోంది ఓ బాలీవుడ్ సంస్థ. ఇందులో భాగంగా ఆమెను కలిసి ఓ కథ వినిపించారని,



## తెలుగు సినిమా స్థాయి పెంచేలా ఆరు కథలు



'పుష్ప' ఫ్రాంచైజీతో 'ఆల్ టైమ్ ఇండియన్ ఇండస్ట్రీ హిట్' స్థాయికి చేరుకున్నారు దర్శకుడు సుకుమార్. తెలుగు రాష్ట్రాలకే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కల్ట్ ఫిల్మ్ మేకర్‌గా గుర్తింపు పొందారాయన. అయితే తెలుగు ప్రేక్షకుల దృష్టిలో సుకుమార్ గొప్పతనం బాక్సాఫీస్ విజయాలకు, స్టార్‌డమ్‌కి మించి ఉంది. ఒకవైపు స్టార్ హీరోల చిత్రాలకు దర్శకత్వం వహిస్తూనే మరో వైపు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ ద్వారా క్రేజీ పాన్ ఇండియా చిత్రాలతోపాటు కొత్తదనంతో కూడిన వైవిధ్యమైన చిత్రాలను అందించడంలో కూడా సుకుమార్ ముందంజలో ఉన్నారు.ఇప్పటివరకు ఈ పది వసంతాల కాలంలో సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై రూపొందాయి. కుమారి 21ఎఫ్, ఉప్పెన, విరూపాక్ష, 18 పేజెస్, పుష్ప–2, గాంధీతాతచెట్టు వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు అగ్ర నిర్మాణ సంస్థలతో నిర్మాణ భాగస్వామ్యంలో పాలు పంచుకుంటూ సుకుమార్ రైటింగ్స్ ఈ సినిమాలు కొత్త ప్రతిభను పరిచయం చేయడంతోపాటు తెలుగు సినిమాకి కొత్త ఊపును ఇచ్చాయి